https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 219 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 21

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | గురువారం, ఏప్రిల్ 16, 2026

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ

ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

02





## వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

### పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి





**హైదరాబాద్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** కుతుబ్ షాహి టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వక్ఫ్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి మిగతా 2లో..

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ పక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా మిగతా 2లో..

## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

02





## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**వికారాబాద్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన మిగతా 2లో..

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం

మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం

రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం

లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు

మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



**హైదరాబాద్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా మిగతా 2లో..

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం

తమిళనాడు సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు

నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు



**చెన్నై, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర మిగతా 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు

బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే

విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. గురువారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మిగతా 2లో..

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు



యూపీ నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే

డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం

మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ మిగతా 2లో..

స్కాలర్స్ జూనియర్ కళాశాల
NEET / JEE ACADEMY
నందిహిల్స్ & నాగవరం, వనపర్తి జిల్లా
Cell: 9949251256, 9491484296

IPE. March - 2026 ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో విజయ పరంపర కొనసాగించిన స్కాలర్స్

BiPC-II 993 B. MAHALAXMI /1000
MPC-II 992 K. NARMADA /1000
ALWAYS No.1
BiPC-I 437 D. PALLAVI / NIMRAH AFSHEEN /440
MPC-I 463 A. BUNNY /470

BiPC: 993 B. MAHALAXMI | 992 ALISHA SHAJI | 991 SUSMITHA | 990 BANDHAVI
MPC: 992 K. NARMADA | 991 K. SHIRISHA
BiPC: 437 D. PALLAVI | 437 NIMRAH AFSHEEN | 436 B. AKSHAYA LAXMI | 434 BHAVYASRI | 434 K. YAMINI | 434 SATHWIKA
434 K. RAJESH | 432 R. INDU | 432 AKHILANDESHWARI | 432 GEYASRI | 432 AKHILA | 431 YUSRA FATHIMA
MPC: 463 A. BUNNY | 462 G. HARSHITHA | 462 SRI VARSHINI | 460 DIVYA SRI
CEC: 406 MUSKAN

990 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 6 | 900 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 98 | 400 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 96

హైదరాబాద్ కార్పోరేట్ కళాశాలలో సుదీర్ఘ అనుభవం పొందిన అధ్యాపకులచే NEET / JEE LONG TERM కోచింగ్ నిర్వహించబడును మరియు
Regular Inter + NEET, Regular Inter + JEE Regular Inter + EAPCET కోచింగ్ ఇవ్వబడును.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



## వారసత్వ కట్టడాలను
# పరిరక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు ,



అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. ÷లంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో
# భూసేకరణ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

**పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

## మోడీ మహిళలకు అతిపెద్ద కానుక

**మహిళా బిల్లుతో వారికి పెద్దపీట**

**వరంగల్ నారీ శక్తి వందన్ అధినియంలో రామచంద్రరావు**



**వరంగల్,ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** ప్రధాని మోడీ సుపరిపాలనలో వరంగల్ లో మునుపెన్నడూ చూడని అపూర్వమైన అభివృద్ధి జరుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ జరుగుతోందన్నారు. 'పీఎం మిత్ర' టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కావచ్చన్నారు. ఈ ప్రాంత ప్రగతికి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులే అందుకు నిదర్శనం అన్నారు. అలాగే మహిళా రాజకీయ సాధికారతకు బాటలు వేస్తూ మోదీ సర్కార్ తీసుకువచ్చిన చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' పట్ల వరంగల్ ప్రజలు అమితమైన హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోదీ కి తెలంగాణ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వరంగల్‌లోని నారీమణులతో కలిసి చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' విజయోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం.. నవ భారత రాజకీయ ముఖచిత్రాన్ని శాశ్వతంగా మార్చబోతున్న ఒక సువర్ణాధ్యాయం అని అన్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీధి విక్రయదారులకు టీ స్టాల్స్ పంపిణీ చేయడం జరిగింది. పట్టణ ఆర్థిక వ్యవస్థలో, ప్రజలకు నిత్యావసరాలను వారి ముంగిటకే చేరువ చేయడంలో వీధి విక్రయదారుల పాత్ర అత్యంత కీలకం. వీరి కష్టాన్ని గుర్తించిన మోదీ 'పీఎం స్వనిధి' పథకం ద్వారా వారి జీవనోపాధికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. పథకం కింద వరంగల్ అత్యధిక లబ్ది పొందడం.. పేదలు, శ్రమజీవులు మరియు చిరు వ్యాపారుల సంక్షేమం పట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. వరంగల్ పర్యటన నిమిత్తం వరంగల్ విచ్చేసినఅధ్యక్షుడికి బీజేపీ కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి బీజేపీ కార్యకర్త హృదయంలో వరంగల్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 1984లో దేశవ్యాప్తంగా మన పార్టీ కేవలం రెండు స్థానాలు గెలుచుకున్నప్పుడు, అందులో ఒక చారిత్రాత్మక విజయం వరంగల్ గడ్డపై జంగారెడ్డి రూపంలో నమోదైందని అన్నారు. ఆనాటి ఆ చారిత్రక ఘట్టం నేటికీ తరతరాల కార్యకర్తలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. తెలంగాణలో కమలవికాసానికి, పార్టీని మరింత విస్తరించాలనే మన దృఢ సంకల్పాన్ని ఇది మరింత బలపరుస్తోందని అన్నారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని



హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ**

**ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం**

**వాడీవేడీగా సాగనున్న సమావేశాలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు.

2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కులగణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లుతో మహిళా రిజర్వేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఏప్రిల్ 16న పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ది కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

## సాంఘిక సంక్షేమ గురుకుల
# కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం
### ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ లో అప్లికేషన్



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టిజిఎస్ డబ్ల్యూ ఆర్ జె సి ఈ టి 2026 ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ చండూర్ సి ఓ ఈ తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంకు సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభ కేంద్రాలు సిఓఈ కోసం ఈనెల 25 లోపు దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోవాలన్నారు ప్రవేశ పరీక్ష,మే 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్సైట్లో చూసుకోవాలని తెలిపారు దరఖాస్తులు వెబ్సైట్లో మాత్రమే అందజేయాలని చండూరు కళాశాల ప్రిన్సిపాల్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో
# పిల్లర్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శియానాల దామోదర్ రెడ్డి



చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పిల్లర్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి.సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం సిపిఐ చౌటుప్పల్ మండల కౌన్సిల్ సమావేశం ఉడుత రామలింగం అధ్యక్షన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో పాత ఎమ్మార్వో కార్యాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు పిల్లర్లతో కూడిన బిజీని నిర్మిస్తామని చెప్పి ఇప్పుడు పిల్లర్లతో కాకుండా మట్టి కట్టతో బ్రిడ్జి నిర్మించి తంగేడి పల్లి రోడ్డు మరియు వలిగొండ రోడ్డు మాత్రమే పిల్లర్ల వేయడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు.చౌటుప్పల్ బస్టాండ్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఇవ్వకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి చౌటుప్పల్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీలు పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని అదే విధంగా ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్,బత్తుల సుధాకర్,టంగుటూరి రాములు,కొండూరు వెంకటేశం,దాసరి అంజయ్య,నీళ్ల బిక్షపతి,రోషన్ గారి అంజయ్య,కుంటి పాపయ్య,దాసరి మనోహర్,తదితరులు పాల్గొన్నారు...

## మహేందర్ సీడ్స్ వారి
# ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలో రైతులకు నూతన ఆధునిక బొంగడంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు.ఈ సందర్భంగా ఒంట్లో కూడా గ్రామానికి చెందిన సబ్సిడీ సత్తిరెడ్డి వారి వ్యవసాయం పొలంలో పది ఎకరాల్లో ఎంపీ30,33మరియు కిరణ్ అనే రకాల సాగు చేసి మంచి ఫలితాలు సాధించారు.పంటలు ఒక్కొక్క కంకిలో సుమారు 350 నుండి 400 గింజలు ఉన్నాయని ఏకరంకు 30 నుండి 40 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు విశ్వాసం వ్యక్తం చేశారు.అది గుర్తించిన కంపెనీ ప్రతినిధులు సీనియర్ ఫ్యాక్టరీ మేనేజర్ బుర్రి అనిల్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైతులు రఘునాథరెడ్డి,నర్సిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి మరియు వందమంది రైతులు పాల్గొన్నారు.ఈ సదస్సులు అగ్రోస్ రైతు సేవ కేంద్రం డీలర్ కర్పూరి సైదులు మరియు కంపెనీ ప్రజానిధులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీలో
# కో ఆప్షన్ మెంబర్స్ ఎన్నిక
### మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన రాజన్న




చండూరు, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ):

చండూరు మున్సిపాలిటీ లో బుధవారం రోజున కో ఆప్షన్ మెంబర్స్ ని ఎన్నుకోవడం జరిగింది, మున్సిపల్ శాఖపై ప్రత్యేక అవగాహన ,అనుభవం కలిగిన సభ్యులుగా మొగుదల సత్తమ్మ , కల్లెట్ల చంద్రకళ కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే, మైనారిటీ వర్గాల ప్రతినిధులుగా షేక్ ఖలీల్ ,మహమ్మద్ సలీమా కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియ మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నిలలో చైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనర్ , వైస్ చైర్‌పర్సన్ , కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ గార్లు పాల్గొనడం జరిగింది.

## గిరీష్ కర్నాడ్ నాటకాలపై విశ్లేషణకు
# డాక్టరేట్ అందుకున్న నూనావత్ వెంకన్న

పెన్ పహాడ్, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):





మండల పరిధిలోని జల్మల్ కుంట తండా గ్రామానికి చెందిన నూనావత్ పాచ్యానాయక్ మేరమ్మల చిన్న కుమారుడు నూనావత్ వెంకన్న డాక్టరేట్ పట్టా అందుకున్నారు.
కాకతీయ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరిశోధకుడైన ఆయన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్నట్టుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ "గిరీష్ కర్నాడ్ ఎంపిక చేసిన నాటకాలలో స్త్రీల చిత్రణ - ఒక అధ్యయనం" అనే అంశంపై ఇంగ్లీష్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. దీపా జ్యోతి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లుగా తెలిపారు. నూనావత్ వెంకన్న ఈ విజయాన్ని సాధించడంపై విశ్వవిద్యాలయ బోధకులు, పరిశోధకులు, అలాగే గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డు

పెన్ పహాడ్, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల వెంకన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా తెలంగాణ ప్రభుత్వం నుండి "దళిత రత్న" అవార్డును అందుకున్నట్లుగా గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న వెంకన్న, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారు. చదువులోనూ ప్రతిభ చూపుతూ, ఎంతో కష్టపడి 21 ఏళ్ల వయసులోనే ఉద్యోగాన్ని సాధించి ఒకవైపు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే అనేక సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి 2014లో రాష్ట్ర సాధన వరకు జేఏసీతో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 2011లో టి యు టి ఎఫ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. అంబేద్కర్ భావజాలంతో దళితుల అభివృద్ధి కోసం, పేద బడుగు వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నారు. లచ్చిమల్ల వెంకన్న భవిష్యత్తులో కూడా దళిత, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మిత్రులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక చట్టాలను కాల రాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్ పహాడ్, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, పెన్ పహాడ్ గ్రామాలలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణితో కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఈ చట్టాలను తీసుకురావడంతో కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చిందనీ, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని, వివిధ రంగాలలో పని చేసే ప్రతి కార్మికునికి కనీస వేతనం 25 వేల రూపాయలు, జీవిత బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాయని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు శ్రావణి, సరస్వతి, సుజాత, విగ్నేష్, మహబూబా, లక్ష్మయ్య, కళమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి
# అనుగ్రహంతో ప్రపంచంలో శాంతి నెలకొనాలి

చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)



శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో విష్ణు పూజ సందర్భంగా దేవాలయం మూల విరాట్ కుపంచామృత అభిషేకం మరియు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి వారిచే మహా పడిపూజ నిర్వహించినారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు కామశెట్టి భాస్కర్ గుప్తా గురు స్వామి వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో నూతన సంవత్సర ప్రారంభోత్సవ సందర్భంగా శబరిమల అయ్యప్ప దేవాలయంలో స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తూరూ లోక కళ్యాణం కోసం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం సర్వలోకాలపై ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతుల ప్రజలు సంతోషంగా ఉండాలని అమెరికా ఇరాన్ దేశాల యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలు భయాందోళన చెందుతున్నాయని ఇలా జరిగితే మూడవ ప్రపంచ యుద్ధం రావడానికి అవకాశం ఉంటుందిఅన్నారు.ఈ యుద్ధాలు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దయవల్ల ఆగాలని ప్రపంచంలో శాంతి నెలకునాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,కౌన్సిలర్స్ రాకేష్ రెడ్డి,ఆలే శ్రీలత చిరంజీవి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఆంజనేయులు,అంతటి రాము గౌడ్,గుత్తికొండ సుధీర్,కిలారి రమణ పెద్దగోని రమేష్ గౌడ్,కామిశెట్టి చంద్రశేఖర్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,తూర్పునూరి నరసింహ గౌడ్,ఉషాంగుల నాగరాజు గౌడ్,బొడ్డు రాజేందర్రెడ్డి,గుర్రం వెంకటేశం,గుండెబోయిన అంజయ్య,కాసోజు లింగాచారి,కాసోజు గోవర్ధన్ చారి,ఓర్సు రాజు,మధు,దాచేపల్లి శ్రీనివాస్,పాశం కృష్ణ,వీరమల్ల యాదయ్య,గుజ్జ భాస్కర్,వెల్దురి రాజేష్,కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో
# కోఆప్షన్స్ సభ్యుల నామినేషన్ కార్యక్రమం

చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)



మునుగోడు ముద్దుబిడ్డ ప్రజా నేత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి ఆదేశాలతో ఈరోజు మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల చేత నామినేషన్ వేయడం జరిగినది.నామినేషన్ల ప్రక్రియలు భాగంగా నామినేషన్లు దాఖలు చేసిన వారు కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ నబి బి జానీ బాబు,సందగళ్ళ విజయ సతీష్,హస్తం గంగా రాములు,మహమ్మద్ నస్రిన్ సుల్తానాఖయ్యూం,బాబా షరీఫ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,కౌన్సిలర్లు కొసనం రాజేష్ రెడ్డి,ఉడుగు జ్యోతి రమేష్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,షాది ఖానా చైర్మన్ కరీం,యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్,ప్రముఖ న్యాయవాదులుఉడుగు శ్రీనివాస్ గౌడ్,కానుగు వెంకటయ్య,దేవాలయ ధర్మకర్తలు వరకల వెన్నెల రవి గౌడు,కామిశెట్టి చంద్రశేఖర్,పల్సర్ సత్యం,ఆవుల యేసు,నల్ల నరసింహ,వీరమల్ల సత్తయ్య గౌడ్,వర్కాల రాము గౌడ్,మాదని ఎల్లప్ప,ఉడుగు వెంకటేశం,ఎజాస్ తదితరులు పాల్గొన్నారు....

# షాపింగ్ మాల్ కాంప్లెక్స్ రత్నం
# ఫౌండేషన్ ఎంసెట్,నీట్,ఐఐటి ఉచిత కోచింగ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాపింగ్ మాల్ కాంప్లెక్స్ రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంసెట్,నీట్,ఐఐటి ఉచిత కోచింగ్ ఇస్తున్న సందర్భంగా ఈరోజు చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత కోచింగ్ సెంటర్లు ను సద్వినియోగం చేసుకోవాలని చరవాణి ముఖ్యం కాదు చదువు ముఖ్యం మనీ ఎంసెట్లో మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు ఉచిత శిక్షణ ఇస్తున్న అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేశం,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు డి శేఖర్ ను అభినందించారు.ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడిన సందర్భంగా స్టేట్ ర్యాంకులు సాధించిన ఎంపీసీ విద్యార్థిని కే శ్రీనిధి(994),కె.వైష్ణవి(992),బైపిసి విద్యార్థిని ఎన్.సునీత(985),జి.వైశాలి(983)మార్కులు సాధించిన విద్యార్థులను కుల ఓకే ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.పేద విద్యార్థిని అయిన కె వైష్ణవికి పై చదువుల కోసం అయ్యే ఖర్చు రత్నం ఫౌండేషన్ బరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు.మల్లేశం సమాచార రక్షణ చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్,అధ్యాపకులు జి మల్లయ్య,సాన,సురేఖ,గణేష్,శ్రావణ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి గ్రామసభలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు.బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించనున్న మండల స్థాయి గ్రామ సభలు నిర్వహణపై ఎంపిడివోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతి మండలంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని, ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.అలాగే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశాలు సజావుగా, పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. వేసవి దృష్ట్యా మంచినీరు, నీడ సౌకర్యం కల్పించాలని స్పష్టంచేశారు. గ్రామసభలకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించాలని తెలిపారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి మంత్రి శ్రీధర్ బాబు

## అధికారులతో సమీక్ష సమావేశం

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:**

ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ధన్వాడలోని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నివాసంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేడిగడ్డకు చేరుకుని ప్రాజెక్టును పరిశీలిస్తారని, అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, తరువాత జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, రవాణా, హెలిప్యాడ్, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మహాదేవ పూర్ పిఏ సీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయుసి వినతి పత్రం

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి అనుబంధం) ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షుడు మాట్లాడుతూ 10 పిఆర్సి సిఫార్సులు ప్రకారం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, మరియు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందజేయాలని, జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.



# ప్రతిభ కనబరిచిన కేజీబీవీ విద్యార్థులకు..

## జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ అభినందన

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బైపీసీలో కీర్తన 436 / 440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో బీ మమత 446/470 మార్కులు, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీ లో మమత 466/470 సాధించారు. తంగళ్ళపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యు లో ఎల్ శృతికి 490/500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486 / 500, మర్రిపల్లి కేజీబీవీలో జి శ్యామల ఎంపీసీ లో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా, ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో కలెక్టర్ ను కలవగా వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జి సి డి ఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# గాలిపల్లి... జవారిపేట
# గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండల పరిధిలోని గాలిపల్లి, జవారిపేట గ్రామాల మధ్య బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. గన్నేరువరం మండలం, పారువెల్ల గ్రామానికి చెందిన వర్కోలు కోటి( 28 )తన బైక్ పై వెళుండగా అదుపు తప్పి ప్రమాదం సంభవించింది. గాలిపల్లి శివారులోకి రాగానే బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మైలురాయిని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కోటీ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు మృతి చెందడంతో పారువేల్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనల తో శోఖ సముద్రంలో మునిగారు.





# విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలు



**నడిగూడెం, ఏప్రిల్ 15 (ప్రజాప్రతిభ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్‌పి శాఖ విశ్రాంత ఉద్యోగి మొలుగూరి వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని, వారి నివాసంలో సంఘ సభ్యులు, కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న విశ్రాంత ఉద్యోగులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా శాఖ జాయింట్ సెక్రటరీ గుండు అనంత రాములు, మండల శాఖ అధ్యక్షుడు ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్యదర్శి రావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎం.డి. ఇబ్రహీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. అంజయ్య, జిల్లా కౌన్సిలర్ పి. విజయమ్మ, రిటైర్డ్ వి.ఆర్.ఓ డి. వెంకటేశ్వర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు సర్వమ్మ, మంగమ్మ, మేరమ్మ, ముత్యాలమ్మ పాల్గొన్నారు

# ఊదరి నరసింహాకు
# తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ
## జయంతి ఉత్సవాల్లో అవార్డు అందజేత

**చౌటుప్పల్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత వర్గానికి చేసిన సేవలు గుర్తించి ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందిస్తుంది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ఊదరి నరసింహ తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డుకు ఎంపికయ్యారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల భాగంగా మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జయంతి ఉత్సవాలకో-చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు,అల్లిబిల్లి మహేందర్ లు ఊదరి నరసింహకు తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా ఊదరి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.కొన్ని సంవత్సరాలుగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతే గేయంగా పనిచేశానని గుర్తు చేశారు.వర్గాల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేశానని గుర్తు చేశారు.ప్రభుత్వం తనకు గుర్తించి అవార్డు అందజేయడం జీవితంలో మరిచిపోని ఘట్టమన్నారు.తెలంగాణ రాష్ట్ర దళితరత్న అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమం చేస్తానని అన్నారు.అవార్డు ఎంపికలు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక తెలిపారు.

# గుర్రంపోడులో రోడ్డెక్కిన అన్నదాత..
# ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం

## బస్తాకు రెండు కిలోల కోతపై రైతుల
## ఆగ్రహం..సమాధానం చెప్పని అధికారులు



**గుర్రంపోడు ఏప్రిల్ 15:ప్రజా ప్రతిభ**

గుర్రంపోడు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు కన్నెర్రజేశారు.ఐకేపీ సెంటర్లు తెరిచినా ఇప్పటివరకు గుర్రంపోడు మండల కేంద్రంలో ఒక్క గింజ కూడా కొనలేదని ఆరోపిస్తూ బుధవారం నల్లగొండ - దేవరకొండ రహదారిపై బైఠాయించారు.ఒకవైపు కొనుగోళ్లలో జాప్యం జరుగుతుంటే,మరోవైపు నిర్వాహకులు బస్తాకు రెండు కిలోల కోత విధిస్తామని చెప్పడంపై రైతులు మండిపడ్డారు.దళారులు,మిల్లర్లు కుమ్మక్కై తమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఓ, ఎంఆర్ఓలను రైతులు నిలదీయగా వారు సమాధానం చెప్పలేక మౌనం వహించారు. తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించి, అక్రమ కోతలను అరికట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**నడిగూడెం, ఏప్రిల్ 15 (ప్రజాప్రతిభ):**




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ ఈటి-2026 ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు.2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభా కేంద్రాలు (సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్), రెగ్యులర్ జూనియర్ కళాశాలలు, సైనిక్ కళాశాలలు, వృత్తి విద్యా కళాశాలలు, అలాగే బాలికల కోసం సైన్స్ మరియు ఆర్ట్స్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష మే 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.వివరాలకు అధికారిక వెబ్‌సైట్లను సందర్శించాలని, దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించబడతాయని స్పష్టం చేశారు.

# దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన కొరిమి రాజ్ కుమార్

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:**

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి, ఏప్రిల్ 17 18 19 వరంగల్ లో జరిగే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 70 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనలో నేటికీ దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు సమానత్వం సామాజిక న్యాయం అభివృద్ధి కుల నిర్మూలన కాగితాలకే పరిమితమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీనవర్గుల హక్కుల కోసం అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి ఎన్డీఏ సర్కార్ హరిస్తుందన్నారు దేశంలో బిజెపి సర్కార్ దళితులపై ఆకృత్యాలు మానభంగాలు హత్యలు ఇలాంటి దుశ్చర్యలు జరుగుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వం ప్రైవేటు రంగాలలో ఎస్సీలకు రిజర్వేషన్లు తప్పకుండా కేటాయించాలన్నారు.బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పనితీరు ఆమోదయోగ్యంగా లేదని అన్ని రంగాల్లో ఎస్సీలను అణగదొక్కుతున్నారన్నారు ఎస్సీల అభివృద్ధికి



డిహెచ్పీఎస్ కృషి చేస్తుంది తెలిపారు.దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17 18న వరంగల్లో జరుగుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పొన్నగంటి లావణ్య, అధ్యక్షులు రాచపల్లి భద్రయ్య, కమలాకర్, వాసంపల్లి రజిత, ఎండి.యాకుబ్ పాషా, శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలి

## అంగన్వాడి రిజిస్టర్ లో రోజువారి వివరాలు నమోదు చేయాలి

## సర్పంచ్ భూక్య సమ్మయ్య



**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:**

గణపురం మండలం మైలారం గ్రామ అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,పిల్లలకి అన్నప్రాసన్న, అక్షర అభ్యాస కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, బాల అమృతం,పాల ప్యాకెట్స్,కోడిగుడ్లు,వివిధ రకాల పోషక ఆహారాలను గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారం లోపం లేకుండా అందించాలని తెలిపారు. అంగన్వాడి రిజిస్టర్లో రోజువారిగా వివరాలను నమోదు చేయాలని అన్నారు. గ్రామాన్ని పోషక ఆహార లోప గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని సర్పంచ్ సమ్మయ్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రపు లావణ్య పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:**

జిల్లాలో రైతులకు మద్దతు ధర సమర్థంగా అందించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునే దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ తెలిపారు.బుధవారం కాళేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ మరియు పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో 24 గంటలు నిరంతర పహారా నిర్వహిస్తాయని వెల్లడించారు.జిల్లా రైతుల ప్రయోజనాలను కాపాడడం మరియు వారికి న్యాయమైన మద్దతు ధర లభించేలా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా పటిష్ట నియంత్రణ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టు ద్వారా వాహనాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించబడతాయని, నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, ఎస్.ఐ తమాషా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శ్రీజ, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, రాజు, గ్రామ పరిపాలన అధికారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




# బయ్యారం పెద్ద చెరువు కట్టపై సీసీ కెమెరాల ఏర్పాటు



**బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 15.**

బయ్యారం పెద్ద చెరువు వద్ద రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అనధికారంగా తూములను లేపి నీటిని వృధా చేయడం గత మూడు రోజులుగా జరుతున్నట్లు సమాచారం. ఇలా తూములను లేపడం వల్ల పంట పొలాలకు అందాల్సిన నీరు వృధా అవ్వడం జరుగుతుంది.ఇలాంటి చర్యల వల్ల యాసంగీ పంటకు అనుమతించబడిన రైతులకు పంటలకు తగిన నీరు అందకుండా ఇబ్బందులు కలగవచ్చని గమనించిన నీటిపారుదల శాఖ అధికారులు ఈ సమస్యను నివారించుటకు చెరువు భద్రతను మెరుగుపరుచుటకు చెరువు తూము సమీపంలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసినట్లు నీటి పారుదల శాఖ డిఈఈ నాగార్జున సాగర్ బుధవారం తెలిపారు.

# కొంపెల్లి అంబేద్కర్‌కు ‘దళిత రత్న’ అవార్డు..

## - ఎంఆర్పీఎస్ నాయకుడికి దక్కిన రాష్ట్ర స్థాయి గుర్తింపు..

**నర్మెట, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే “దళిత రత్న” అవార్డు–2026ను కొంపెల్లి అంబేద్కర్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ జేరిపోతుల పరశురాములు చేతుల మీదుగా అందుకున్నారు. నర్మెట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో జన్మించిన కొంపెల్లి అంబేద్కర్ చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్నారు. మాదిగ సమాజ అభ్యున్నతే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యమై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. 2017లో నర్మెట్ట మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి పలు గ్రామాల్లో జాతి ఐక్యతకు కృషి చేశారు. 2020లో రఘునాథపల్లి మండల ఇన్‌చార్జిగా, 2022లో బచ్చన్నపేట మండల ఇన్‌చార్జిగా, 2024లో దేవరుప్పుల–పాలకుర్తి మండల ఇన్‌చార్జిగా, ప్రస్తుతం రఘునాథపల్లి మండల ఇన్‌చార్జిగా, జనగామ జిల్లా ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి, కేసులకు భయపడకుండా పోరాడిన ఆయన సేవలు హర్షణీయమైన పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా కొంపెల్లి అంబేద్కర్ మాట్లాడుతూ తనను గుర్తించి దళిత రత్న అవార్డు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దళిత, బహుజన పేద వర్గాల హక్కుల కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ పురస్కారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే



**బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 15.**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని వారి కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ గార్ల బయ్యారం మండలాలకు సంబంధించిన అనేక అభివృద్ధి పనులకు,పెండింగ్ వర్క్ లకు సంబందించిన అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు.రబిలో పండించిన మొక్కజొన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ని ఎమ్మెల్యే కనకయ్య కోరారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర భట్రాజుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా భాస్కరుని పృథ్వీరాజు ఎన్నిక...

## - భట్రాజులు సరస్వతి పుత్రులు..

## - అక్షరాభ్యాసానికి ప్రత్యేక స్థానం.... ప్రొఫెసర్ జయవీర్ రాజు..

**బచ్చన్నపేట, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

తెలంగాణ భట్రాజుల సంఘం జనగామ జిల్లా ఎన్నికలు బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భాస్కరుని పృథ్వీరాజు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా డాక్టర్ సి.వి. జయవీర్ రాజు (రిటైర్డ్ ప్రొఫెసర్), ఎన్నికల పరిశీలకుడిగా కొనగంటి దయాకర్ రాజు వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా అంబటి కిషన్ రాజు, కోశాధికారిగా వ్యాసభట్టు గిరిధర్ రాజు ఉపాధ్యక్షులుగా సింగభట్టు నర్సింహరాజు, మహేందర్ రాజు, వ్యాసభట్టు శ్రీనివాస్ రాజు ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా చెన్నమాధవుని సుదర్శన్ రాజు, సంయుక్త కార్యదర్శిగా పవన్ రాజు, కార్యదర్శులుగా అంబటి రాఘవేంద్రరాజు, వ్యాసభట్టు రమేష్ రాజు, ఎర్రం రాజు రామరాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కాసు రమేష్ రాజు, నీలకంఠం ప్రభాకర్ రాజు, అంబటి ప్రకాష్ రాజు, అంబటి రఘుభూషణ్ రాజు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి డాక్టర్ సి.వి. జయవీర్ రాజు మాట్లాడుతూ భట్రాజు కులానికి విద్య, సాహిత్యంపై విశేషమైన అనుబంధం ఉందన్నారు. ఇతర కులాలకు వృత్తులు ఉన్నట్లే భట్రాజులు విద్యను ఆశ్రయించి జీవనాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాజుల కాలం నుంచే భట్రాజులతో అక్షరాభ్యాసం చేయించడం



ఆనవాయితీగా కొనసాగుతోందని, అలా చేయిస్తే సరస్వతి కటాక్షం లభిస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు భాస్కరుని పృథ్వీరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 15.**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో దేశిని కొమురయ్య దిశ దినకర్మలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరైన కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారులు దేశిని రాంబాబు,దేశిని నగేష్,దేశిని శీనులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు.వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, సపవత్ రాందాస్ నాయక్, సర్పంచ్ లింగా నాయక్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మూల వాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనఖీ: వేములవాడ డి.ఎస్.పి.

## వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనఖీ చేసిన.... వేములవాడ డి.ఎస్.పి శ్రీనివాసులు.

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలవాకు ఇసుక రీచ్ ను పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తో కలిసి డిఎస్పి శ్రీనివాసులు ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల విధానం రవాణా అనుమతులు రికార్డుల నిర్వహణ తదితరు అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం “మన ఇసుక వాహనం” ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు అక్రమంగా ఇసుక రవాణా చేయడం అనధికార నిల్వలు ఉంచడం



వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి దారుణం

## ఉద్యోగాల పేరుతో హామీలు ఇచ్చిన ప్రభుత్వం హామీల అమలు చేయడంలో విఫలం.

మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)






తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది.ఉద్యోగాల పేరుతో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది.మహబూబాబాద్ వేదికగా మేము నిరుద్యోగుల తరపున ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాము.రాష్ట్రంలో లక్షలాది మంది యువత చదువులు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. కానీ, ఖాళీలను భర్తీ చేయకుండా, నోటిఫికేషన్లు ఆలస్యం చేస్తూ ప్రభుత్వం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడుతోంది.రెండు లక్షల ఉద్యోగాలు అని ఇచ్చిన హామీ ఇప్పటివరకు ఎక్కడుంది? ఈ ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి.మహబూబాబాద్ జిల్లాలో కూడా వేలాది మంది యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారు.సరైన మార్గదర్శకం లేక, అవకాశాలు లేక వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ పరిస్థితికి పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించాలి.ఈ కార్యక్రమంలో ఇంద్ర నాయక్, ప్రవీణ్, సూర్య ప్రకాష్, శింబు, భూక్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి డివిఎస్ఎఫ్ఐ (డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) నాయకత్వం మద్దతు తెలిపింది.

**మా డిమాండ్లు:**

ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలినిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలిజాబ్ క్యాలెండర్‌ను ఖచ్చితంగా ప్రకటించి అమలు చేయాలిప్రతి జిల్లాలో ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలను నిర్వహించాలిప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, మహబూబాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలు ఆడితే, ఉద్యమం మిన్నంటుతుంది.

# భవిష్యత్తును మార్చేది అక్షరం

## సోమవరపు వెంకట రాంప్రసాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్ - రోటరీక్లబ్

మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ).






భవిష్యత్తును మార్చేది అక్షరం మాత్రమే అని రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ నిఘంటువులు పంపిణీ చేశారు.మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్, అతిధులుగా అసిస్టెంట్ గవర్నర్ సందసాని నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి రాజేష్, మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ లీడర్లు వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ తోర్నాల నగేష్ కుమార్ లు హాజరయ్యారు.ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ మాట్లాడుతూ చికాగోలో పాల్ హ్యారీస్ నాయకత్వంలో 1920వ. సంవత్సరంలో ప్రారంభమైన రోటరీక్లబ్ ప్రపంచమంతా విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నాడు.అందులో భాగంగా మహబూబాబాద్ రోటరీ సేవలు అనన్య సామాన్యమని ప్రశంసించారు. విద్య, వైద్య, ఆరోగ్య రంగాల్లో వందలాది నిరుపేద విద్యార్థులకు,మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వసతుల కల్పన, వైద్య సహాయం చేసిన ఘనత రోటరీదే అని పేర్కొన్నారు. పేద విద్యార్థినిలకు సైకిళు ౖ, పది లక్షల విలువచేసే రీయూసబుల్ సానిటరీ ప్యాడ్లు అందించామన్నారు.మహిళలకు కుట్టు మిషన్లు, కృత్రిమ కాళ్ళ అమరిక, వినికిడి యంత్రాలతో పాటు సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు వెలకట్టలేనివన్నారు.అందులో భాగంగా ఈరోజు పాఠశాల విద్యార్థులకు నిఘంటువులను ఇవ్వడం ద్వారా వారు ఇంగ్లీష్ భాషను మరింత లోతుగా అర్థం చేసుకుంటారని అన్నారు. మన జీవితాన్ని,భవిష్యత్తును మార్చేది చదువు ఒక్కటే అని ఉద్భోదించాడు.ఏదేమైనా మహబూబాబాద్ జిల్లాలో అనితర సాధ్యమైన సేవా కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబాబాద్ రోటరీక్లబ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని హర్షధ్వానాల మధ్య అన్నారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, గూడూరు నాగేశ్వరరావు, కళ్లెం వెంకట్ రెడ్డి, సాధు మహిపాల్ రెడ్డి, నాళ్ళ లక్ష్మీనర్సింహారావు, నాళ్ళ వీరన్న, కట్ల వెంకన్న, ఇమ్మడి కృష్ణమూర్తి, జంగాల నర్సింహారావు, దూదికట్ల సత్యం, వల్లాల రమేష్, మాలె శ్రావణ్, వనమాల సురేష్ అచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి పాఠశాలలో

# ఘనంగా ట్వీన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం






మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మండలంలోనిప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం బ్రాహ్మణపల్లిలో వినూత్న రీతిలో నిర్వహించారు.బ్రాహ్మణపల్లికి సమీపంలో ఉన్న జిల్లెల్ల గూడెం, కొమ్ముగూడెంలో ప్రాథమిక పాఠశాలలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను,ఉపాధ్యాయులను బ్రాహ్మణపల్లి పాఠశాలకు ఆహ్వానించారు. వారికి ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో ఉన్నటువంటి వసతులు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం దగ్గరుండి వివరించారు.విద్యార్థులకు ఆటల పోటీలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించి, వాటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని,తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పాఠశాలల్లో ట్వీనింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.సమీపంలో ఉన్న ఒక పాఠశాల ఆతిథ్యం ఇవ్వగా మిగతా పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులను అతిథులుగా ఆహ్వానిస్తారని వివరించారు. ఈ సందర్భంగా జిల్లెల్లగూడెం కొమ్ముగూడెం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు చక్కని గార్డెనింగ్, ఆట స్థలం, ల్యాబ్ తో పాటు డిజిటల్ క్లాస్ రూమ్ లాంటి అన్ని సౌకర్యాలు ఉన్న బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఆరో తరగతిలో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లెల్ల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడూరు నాగేశ్వరరావు కొమ్ముగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ రవి, విలేఖరి ఆలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్,గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్ ,గిద్దె శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి సమస్యలు పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం

## ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్.

మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపాలిటీ లో వేసవికాలం లో ప్రజల నీటి సమస్య ను అధిగమించుటకు సమస్యల పరిష్కారానికి శాసన మండలి సభ్యులు తక్కెళ్ల పెల్లి రవీందర్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ డి.ఈ ఉపేందర్ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గుండా రాజశేఖర్ కౌన్సిలర్ లు చిట్యాల జనార్దన్ గద్దె నీరజ రవి ముత్యం వెంకన్న రజిత లింగస్వామి కందుకూరి సుధామోహన్ భూక్యా బుజ్జీరాంజీ నాయక్ మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐటిడిఏ సాధన కోసం ఉద్యమిస్తాం

## ఆర్ శ్రీరాం నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ గిరిజన సంఘం(టిజీఎస్) పిలుపు.




మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ లో ఐటిడిఏ ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మహబూబాబాద్ లో ఐటీడీఏ సాధన కోసం త్వరలో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు.బుధవారం మహబూబాబాద్ లోని పెరుమాళ్ళ జగన్నాథంభవన్ లో బానోత్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో 15 రకాల హామీలను అమలు చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు అమలు చేస్తామన్న ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయకుండా గిరిజనులను మోసం చేసిందని ఆరోపించారు.రాష్ట్రంలో మైదాన ప్రాంత గిరిజనులు గణనీయంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాతో పాటు 5 జిల్లాల్లో ప్రత్యేక గిరిజన సమగ్రాభివృద్ధి సంస్థ(ఐటిడిఏ)లను ఏర్పాటు చేస్తామన్నారన్నారు.ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు, ప్రతి తండా,గూడెం గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల ప్రత్యేక నిధులు, గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్లు వేలకోట్ల నిధులు ఖర్చు చేస్తామన్న ప్రభుత్వం గత రెండున్నర ఏళ్ల పాలనలో హామీలు కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. హామీల అమలు కోసం తెలంగాణ గిరిజన సంఘం త్వరలోనే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతుందని అన్నారు. గిరిజనులు గిరిజన సంఘాలు ఈ ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యహరి, జిల్లా సహాయ కార్యదర్శి మాలోత్ కిషన్, నాయకులు అశ్విని, శ్రావణి, శ్రీరామ్, శంకర్, చందు, నరేష్,వెంకన్న, కేస్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల దృష్ట్యా పనులు సమయానికి పూర్తయ్యేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:

సరస్వతి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు.

బుధవారం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్ మరియు మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అలాగే, పార్కింగ్ సదుపాయాలు మరియు ఘాట్ పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ రవీంద్ర నాథ్,దేవస్థానం ఈఈ మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు.సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## రాయికల్ వాసికి దళిత రత్న అవార్డు



రాయికల్, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి (రాయికల్) జగిత్యాల జిల్లాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది డా "బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57 ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ రాష్ట్రఉపాధ్యక్షులు ఔషధం రవీందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషం గా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవ కార్యక్రమాలు చేసి మరిన్ని మన్ననలను పొందుతానాని తెలియజేశారు.అలాగే అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు

### - సర్పంచ్ కుంజా వినోద్



ములకలపల్లి , ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ కుంజా వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యాలయం, బ్యాంకుల వద్దకు వచ్చే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండటం కోసం మినరల్ వాటర్ ను చలివేంద్రం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన ర్యాలీ

- వాహన దారులు హెల్మెట్ ధరించాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి
- మండల కాంగ్రెస్ నాయకులు తాండ్ర ప్రభాకర్ రావు
- ప్రధానోపాధ్యాయులు బి శంకర్



ములకలపల్లి , ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

రోడ్డు భద్రత దినోత్సవం సందర్బంగా ఎంపియుపిఎస్ తిమ్మంపేట పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు బి శంకర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వాహన దారులు తప్పకుండ హెల్మెట్ ధరించాలి.మద్యం సేవించి వాహనం నడపరాదు, మైనర్ బాల బాలికలలు బైక్ నడపకూడదు, ఫోర్ వీలర్ వాహన దారులు తప్పకుండ సీట్ బెల్ట్ ధరించాలి.అతి వేగంతో వాహనలను నడపరాదు, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి అనే విషయాలపై తిమ్మంపేట లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మల, ప్రశాంత్, సురేష్, తల్లిదండ్రులు సుధాకర్, నరేష్, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక పెండింగ్ అంశాలను పరిష్కరించాలి వినతి పత్రం

### కొత్త ఈ హెచ్ ఎస్ విధి విధానాలను రూపొందించాలి,
### వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి,
### సిపీఎస్ రద్దు -ఓపిఎస్ పునరుద్ధరించాలి.
### టీజీఈ జేఏసీ ఛైర్మన్, సెక్రటరీ వడ్డెబోయిన శ్రీనివాస్ ,ఎండి రఫీ

మహబూబాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే ధర్నాకు అనుమతి కోరడం 17.04.2026 మధ్యాహ్నం విరామ సమయంలో నల్ల బ్యాడ్జిల తో నిరసన టిజిటీజేఏసీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ వడ్డె బోయిన శ్రీనివాస్ సెక్రటరీ జనరల్ మహమ్మద్ రఫీ తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టి జిఈజేఏసీ) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని (33) జిల్లాల్లో, హైదరాబాద్ సిటీ (హెచ్ ఓడి)సెక్రటేరియట్ తో పాటు మండల, డివిజన్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేయబడుతున్నాయి.రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల ఉద్యోగులను ప్రతినిధిత్వం వహిస్తున్న 206 సంఘాల తరపున ఈ చర్యలు చేపట్టబడుతున్నాయి.టీజీఈ జేఏసీ ప్రధానంగా క్రింది నాలుగు కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతోంది:2వ పిఆర్సి అమలు: పిఆర్సి కమిటీ ఏర్పాటు అయ్యి దాదాపు 30 నెలలు పూర్తయిన నేపథ్యంలో, 51% ఫిట్‌మెంట్‌తో 2వ పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి, జూన్ 2లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించరాదని స్పష్టం చేశారు.లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ చేపట్టనున్నట్లు హెచ్చరించారు.పెండింగ్ బిల్లుల విడుదల: రాష్ట్రంలో సుమారు ?13,000 కోట్ల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా విడుదల చేసి, ప్రతినెల రిటైర్ అవుతున్న ఉద్యోగులు పెన్షనర్లకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.(2) ఆరోగ్య కార్డుల అమలు ( ఈ హెచ్ ఎస్): ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని వెంటనే తొలగించి, కొత్త ఈహెచ్ఎస్ విధివిధానాలను రూపొందించి, మే 1 నుంచి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ రద్దు -- ఓ పి ఎస్ పునరుద్ధరణ:రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్)ను పునరుద్దరించాలని, అలాగే 01-09-2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇవి కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మిగిలిన దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న 64 అంశాలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిశీలించి పరిష్కరించాలనిటిజిఈ జేఏసీ కోరింది.ఈ కార్యక్రమంలో ఎండి. రఫీ సెక్రటరీ జనరల్, నాయకులు ఏం. సతీష్ రెడ్డి, ఏ. మురళీకృష్ణ, బి. రమేష్, ఏం. రోహిత్, ఏం. రంజిత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు కూడా హెల్మెట్ అవసరం

### హెల్మెట్ ఒకటే ప్రాణాలను రక్షించే ప్రధాన భద్రత సాధనం.
### ఆర్రైవ్ అలైవ్ --2026 భాగంగా మూడవరోజు రోడ్డు భద్రత పై అవగాహన బైక్ ర్యాలీ ఎస్పీ డా. శబరీష్.

మహబూబాబాద్ ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ)





మహబూబాబాద్ పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఆర్రైవ్ అలైవ్ --2026 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రోడ్డు భద్రత పై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో తమ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లే తల్లిదండ్రులు, వారి పిల్లలు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలలో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, పిల్లల భద్రత ప్రతి తల్లిదండ్రి యొక్క ప్రథమ బాధ్యత అని తెలిపారు. చిన్న దూరం ప్రయాణం అయినా, "ఇప్పుడు అవసరం లేదు" అనే నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో చెప్పలేమని, హెల్మెట్ ఒక్కటే ప్రాణాలను రక్షించే ప్రధాన భద్రతా సాధనం అని పేర్కొన్నారు.పిల్లలను ముందుగా కూర్చోబెట్టి లేదా వెనుక కూర్చోబెట్టి ప్రయాణించే సమయంలో వారికి సరిపోయే సైజ్ హెల్మెట్ తప్పనిసరిగా పెట్టాలని సూచించారు. హెల్మెట్ సరైన విధంగా బిగించి పెట్టకపోతే ఉపయోగం ఉండదని, కాబట్టి సరిగ్గా ధరించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు.ఒక్క కుటుంబం మాత్రమే కాకుండా సమాజం మొత్తం ఈ నియమాన్ని పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించమని గుర్తు చేయడం ద్వారా మంచి మార్పు తీసుకురాగలరని,రోడ్డు భద్రత కుటుంబ స్థాయి నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.వేగ పరిమితులు పాటించడం, ట్రిపుల్ రైడింగ్ నివారించడం, ట్రాఫిక్ నియమాలను గౌరవించడం వంటి అంశాలు కూడా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలకమని వివరించారు.ప్రతి తల్లిదండ్రి తమకు మాత్రమే కాకుండా తమ పిల్లలకు కూడా హెల్మెట్ పెట్టి ప్రయాణించడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా నిలవాలని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని గుర్తుంచుకుని, హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా పాటించాలని ఈ సందర్బంగా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు డిఎస్పి మోహన్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ వెంకట్ రెడ్డి సిఐలు ఎస్ఐలు ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది పట్టణంలోని మహర్షి విద్యాలయం గాదెరుక్మారెడ్డి స్కూల్ ఫోకస్ రత్న స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు హెల్మెట్లతో పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ పై శిక్షణ కార్యక్రమం

### సేంద్రియ సాగు వైపు దృష్టి సారించాలని రైతులకు సూచన

జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ న్యూస్:

గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామ రైతు వేదికలో బుధవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖులు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య , షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మణికుమార్, పరశు రాంపల్లీ గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య పరశురాం పల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ,కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లు కట్కూరి స్వప్న ,ఉడుత రజిత ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కట్కూరి తిరుపతి రెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఉడుత రవీందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి ఏనుగుల అమూల్య పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ, రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు.శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు.ఈ పద్ధతులు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని,దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయనితెలిపారు.తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయుక్తమని స్పష్టం చేశారు.కృషి సఖులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో కరపత్రం, టోపీ, నోట్‌ప్యాడ్, పెన్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ ఉన్నాయి. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.



## ఈ నెల 18వ తేదీన హైదరాబాద్‌లో జరిగే టీయుఎఫ్ సదస్సును విజయవంతం చేయండి

### -టీయుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి.

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 15.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన హైదరాబాదులో నిర్వహించే సదస్సును విజయవంతం చెయ్యాలని మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేసుకోవడం కోసం కదిలిరావాలని,ఉద్యమకారులకు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన 250 గజాల స్థలము,25 వేల రూపాయల పెన్షన్ ఇస్తానని రెండు సంవత్సరాలకు పైగా కావస్తున్న ప్రభుత్వానికి ఎలాంటి స్పందన లేదని,ఈ నెల 18వ తారీకు శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాదు తార్నాకలో మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సు ను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.ముఖ్యముగా



మహబూబాబాద్ జిల్లాలోని ఉద్యమకారులందరూ రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు అత్యధికంగా పాల్గొనాలన్నారు.ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చీమ సీనన్న పాల్గొంటారన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ విజయ శాంతి,ఉద్యమకారుడు కోదండరామ్, మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ సత్యనారాయణ,ఇతర నాయకులు ఉద్యమకారులు కళాకారులు మహిళా నాయకురాలు యావత్ తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని ఈ సదస్సును విజయవంతం చెయ్యాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# గంధంపల్లిలో చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం..

**-పోలీసు అధికారుల ప్రశంసలు..**

**-లబ్ధిదారుల కళ్ళలో ఆనందం..**







**బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 15.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ గంధంపల్లి రైతు వేదికలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పేద ప్రజల ఉపాధికి దోహదపడే విధంగా వివిధ ఉపకరణాల పంపిణీ బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన పోలీసు అధికారులు చేతన ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఉద్యోగ రీత్యా అమెరికాలో స్థిరపడ్డప్పటికీ స్వగ్రామాన్ని మరవకుండా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ళ రవి కుమార్ సేవా భావం ప్రశంసనీయం అని మహబూబాబాద్ డిఎస్పీ నంబూరి తిరుపతిరావు పేర్కొన్నారు.విదేశాల్లో ఉంటూ కూడా స్వదేశ ప్రజల అభ్యున్నతికి కృషి చేయడం గొప్ప విషయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు 13 తోపుడు బండ్లు,మూడు పిండి మిల్లులు, మూడు ఇస్త్రీ పెట్టెలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఎల్మాస్ మాగ్నెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సిఎస్ఆర్ సంస్థ నిధులు అందించగా చేతన ఫౌండేషన్ సభ్యులు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.చేతన ఫౌండేషన్ ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు చేతన ఫౌండేషన్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు.చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ళ రవి కుమార్ మార్గదర్శకత్వంలో బంధుమిత్ర బృందం రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వారి నిస్వార్థ సేవకు నిదర్శనం అని డిఎస్పి తిరుపతి రావు అన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాలకు పోలీసు శాఖ నుండి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ కుమార్,సిఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి,చేతన ఫౌండేషన్ కెనడా ప్రతినిధి సీతారామారావు,సంస్థ అధ్యక్షుడు వెనిగళ్ళ అనిల్ కుమార్,ఉపాధ్యక్షుడు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు,జాయింట్ సెక్రటరీ దొడ్డా సీతారామయ్య, సభ్యులు తాతా గణేష్,నవీన్,రషీద్, తోటకూర అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ వద్దు.?తాసిల్దార్‌కు వినతి

**అంబేద్కర్ చౌరస్తాలో గత24 రోజులుగా డంపింగ్ యార్డ్ నిర్మాణ రద్దు కొరకు దీక్షలు.**

**జేఏసీ మద్దతుగా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో.**

**మండలంలోని 20 గ్రాముల ఉపసర్పంచులు అందరూ డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతులు.**

**డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంత వరకు మా పోరాటం ఆగదు.?వన్నాల శివాజీ.**






**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గత24 రోజులుగా వేస్ట్ టు ఎనర్జీ పవర్ రైట్ నిర్మాణ రద్దు కొరకై నిరవధిక దీక్ష కొనసాగిస్తున్న అఖిలపక్ష జేఏసీ మద్దతుగా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలోని 20 గ్రాముల ఉపసర్పంచులు అందరూ వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ రద్దు కొరకై మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఒక్కరోజు దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ మాట్లాడుతూ, వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంతవరకు మేమంతా ఉప సర్పంచ్ గా ఉప సర్పంచ్ల అందరు మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు ఏక స్తులమై మా వంతు కృషిగా ప్రభుత్వానికి శాంతియుతంగా పై అధికారులకు ఈ జటిలమైన సమస్యని తెలిపి డంపింగ్ యార్డ్ రద్దయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపుతున్నాము. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపు తున్నాము. అలాగే మద్దతుగా మండలంలోని ఉప సర్పంచులు మంద సతీష్, శనిగరపు ఐలయ్య, గీసిడి శైలజామా, మహేందర్ రెడ్డి, బండి రాజు, బండి నరేష్, జనగామ రాజేశ్వరరావు, ఇప్పలపల్లి రామకృష్ణ, గిన్నారపు మహేందర్, బొల్లవేణి అజయ్, ఆవుల రాజకుమార్, నేరెళ్ల శ్రీనివాస్, జడల అశోక్ కుమార్, ఆవుల సంపత్, కాశిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, బిక్షపతి, జాలి బలరాం రెడ్డి, పంజాల రాజు, సుధాకర్ లతో పాటు అఖిల పక్ష జేఏసీ సభ్యులు జనార్ధన్, సందేల వెంకన్న, హనుమంత రావు, జైపాల్ రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, కాట్రపల్లి మాజీ సర్పంచ్ తొగరు బిక్షపతి, పాల్గొని మద్దతు తెలిపి స్థానిక తహసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

# మానవత్వం చాటిన బాల్య మిత్రులు..

**ముప్పు నరేష్ అనారోగ్యంతో మృతి**

**తోటి మిత్రులు మృతుడి కుటుంబానికి రూ. 65 లు నరేష్ సతీమణికి ఆర్థిక సాయం.**

**హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనులు నిర్వహణ.**

**ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి.**

**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన బాల్యమిత్రులు నరేష్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం 1నిమిషం మౌనం పాటించారు. 2003-04 వరకు పదవ తరగతి సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదివిన స్నేహితులు నరేష్‌తో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మాతో కలిసి ఆడి పాడి చదువుకున్నమంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాల్యమిత్రులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన తోటి మిత్రులు కలిసి రూపాయలు 65 వేల నగదును నరేష్ సతీమణికి అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇకపై కూడా నరేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తోడుగా నిలుస్తామని మిత్రులు తల్లికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన బాల్య మిత్రులు, ఇంటర్-డిగ్రీ మిత్రబృందం పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**ఏసీబీ రైడ్ లంచం తీసుకుంటూ చిక్కిన హుజురాబాద్ మున్సిపాలిటీ ఏఈ.**

**ఎంబీ రికార్డులను పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేసిన అసిస్టెంట్ ఇంజినీర్ నుసుం సుధాకర్ రెడ్డి.**

**కాంట్రాక్టర్ నుంచి రూ.50,000 లంచం..ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్.**





**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్‌లో ఏసీబీ రైడ్‌లంచం తీసుకుంటూ చిక్కిన మున్సిపాలిటీ ఏఈ ఎంబీ రికార్డులను పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేశాడు. ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్ ప్రణాళికతో డబ్బులు తీసుకుంటుండగా పట్టివేత. హుజూరాబాద్ మున్సిపాలిటీలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నుసుం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. బుధవారం రోజు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద కాంట్రాక్టర్ నుంచి రూ.50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు అతడిని రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుకున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన వర్షపు నీటి కాలువ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్, ఎంబీ నమోదు చేసి తుది బిల్లును ప్రాసెస్ చేయ డానికి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పక్కా ప్రణాళికతో నిందితుడి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగాపట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడి కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచించింది.

# భద్రాచలంలో ఘనంగా జల మహోత్సవం

**హర్ ఘర్ జల్ లక్ష్యంగా తాగునీటి హామీ**

**వేసవిలో నీటి కొరత  లేకుండా చర్యలు**

**అధికారులకు ఎమ్మెల్యే సూచనలు**



**భద్రాచలం, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ):**

భద్రాచలం కొత్త మార్కెట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విషన్ భగీరథ విభాగం ఆధ్వర్యంలో జల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హర్ ఘర్ జల్" నినాదంతో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు కూడా తాగునీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతరం నీటి సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు.అలాగే, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు తమ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పునెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**వేంసూరు, ఏప్రిల్ 14, ( ప్రజా ప్రతిభ ):-**

వేంసూరు మండలం వి. వెంకటాపురం గ్రామం లో డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ వేడుకలకు గ్రామ వార్డు సభ్యులు పిల్లి సాంబయ్య, కోండ్రు శేషు, కోండ్రు కృష్ణ, కోండ్రు వెంకటేశ్వరరావు, కోండ్రు దుర్గా, కోండ్రు సతీష్, కోండ్రు సర్వేష్,కోండ్రు శ్రీను, కోండ్రు వెంకట్,కోండ్రు నిషికాంత్, కోండ్రు సంజయ్,కోండ్రు లోకేశ్వరరావు,కోండ్రు నరేష్,చింత రాజ శేఖర్,వరకా వెంకటేశ్వరరావు, పిల్లి పృథ్వి,పిల్లి బుచ్చలు, మారాజు పుల్లారావు, విగ్నేష్,సుందరం, చెన్నారావు, వంశీ, వేల్పుల కరుణాకర్ రావు తదితలులు పాల్గొన్నారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారి ఆశయాలు కోసం పాటుపడాలి అని తెలియజేశారు.

# తుంగూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం..

బీర్ పూర్,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ )





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో బుధవారం "హిందూ సమ్మేళనం" కన్నుల పండుగ గా జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఏస్.ఏస్)ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం హిందూ సమాజం యొక్క ఐక్యతను, సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సంస్కృతే మన జీవన నాడి: డాక్టర్ శ్రీ శిల్పా దీదీ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శ్రీ శిల్పా దీదీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యత సాధ్యమని" ఆమె పిలుపునిచ్చారు. జాతి ఐక్యతతోనే దేశాభివృద్ధి అఖిల భారత హిందూ జాగరణ మంచ్ సంఘటన మంత్రి శ్రీ పెదబల్లి దేవేందర్ ప్రధాన వక్తగా విచ్చేసి తన ధార్మిక ప్రసంగంతో అందరినీ ఉత్తేజపరిచారు. దేశం అభివృద్ధి పథంలో పయననించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి ఎనిమిది ఉన్నత గుణాలు పెంపొందుతాయని ఆయన వివరించారు.మండలంలోని గ్రామ గ్రామం నుండి హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.రానున్న రోజుల్లో ప్రపంచమంతా హిందుత్వం వైపు, భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు.ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తల పకడ్బందీ ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యంతో తుంగూర్ హిందూ సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతమైంది.చివరగా, ఐక్యమత్యమే మహాబలమని, హిందూ సమాజం యొక్క శక్తిని చాటిచెప్పే ఇలాంటి సమ్మేళనాలు గ్రామీణ స్థాయిలో మరింత చైతన్యాన్ని నింపుతాయని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

## జగన్నాధపురం అభివృద్ధే లక్ష్యం

### - సర్పంచ్ కుంజా వినోద్





ములకలపల్లి , ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు రోడ్ విస్తరణ లో భాగంగా 2వ సారి నోటీసు అందజేసారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ జగన్నాధపురం గ్రామంలో మెయిన్ రోడ్డు, పంచాయతీ ఆఫీస్ వరకు ఇరువైపులో ఉన్న వ్యాపారస్తులు గత నెల (మార్చి) 6వ తేదీన పంచాయతీ రాజ్ మరియు ఆర్అండ్ బి శాఖల అధికారులు ఇచ్చినటువంటి నోటీసుకు అనుగుణంగా ఆర్అండ్ బి లో ఉన్న కట్టడాలను తొలగించగలరని మనవి చేసారు. జగన్నాధపురం గ్రామ అభివృద్ధి కొరకై చేస్తున్న ఈ ప్రయత్నానికి మీరందరూ మద్దతుగా ఉండాలని అన్నారు. ఈ విషయమై పంచాయతీ ప్రజలు ఎటువంటి సందేహాలు పడాల్సిన అవసరం లేదు. అభివృద్ధి కి సహకరించి ప్రభుత్వానికి అండగా ఉండాలని మీకు నేను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఇబ్రహీం, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన





అడ్డాకుల, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ )

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి సూచనల మేరకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా అడ్డాకుల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై సూచనలు అందించి, ర్యాలీగా బస్టాండ్ వరకు తీసుకెళ్లి మానవహారం నిర్వహించారు. అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ విద్యార్థులు, ప్రజలతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించిన పోలీసులు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దృఢమైన యువత బలమైన భారత్. తహసిల్దార్ స్వప్న

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఖేలో ఇండియా స్ఫూర్తితో గ్రామీణ యువతలో క్రీడా జోష్ మిడ్జిల్ లో 'సంసద్ ఖేల్' కోకో, కబడ్డీ,వాలీబాల్ పోటీలు ఘన ప్రారంభం.మిడ్జిల్ మండల కేంద్రంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి. కే. అరుణ నాయకత్వంలో నిర్వహిస్తున్న 'సంసద్ ఖేల్' క్రీడా కార్యక్రమంలో భాగంగా కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో స్వప్న, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్,నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె తిరుపతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు టీషర్టు పంపిణీ చేసి యువతను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో స్వప్న మాట్లాడుతూ.ప్రధాన మంత్రి నరేంద్ర మోది సంసద్ ఖేల్' వంటి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఒక గొప్ప అవకాశమని, చిన్న గ్రామాల నుంచి కూడా గొప్ప క్రీడాకారులు తయారవుతారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపు కోసం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటమిని ఒక పాఠంగా తీసుకుని ముందుకు సాగితే విజయం తప్పక వస్తుందని యువతకు ప్రేరణనిచ్చారు.గ్రామీణ యువత ప్రతిభకు క్రీడలే వేదిక"ఎన్ రాజేశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..యువత క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని అన్నారు. నేటి యువత మొబైల్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారిస్తే వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా ఎన్నో ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆంజనేయులు, నవీన్ అరవింద్,తదితరులు మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తిని గుర్తించి పోలీసులకు

# అప్పగించిన ఆటో డ్రైవర్‌కు నగదు పురస్కారం

భద్రాచలం, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ):




భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన వ్యక్తిని గుర్తించి పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్‌కు నగదు పురస్కారం అందజేసిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం... తేది 12.04.2026న ఒక వ్యక్తి కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై జి. స్వప్న కేసు నమోదు చేసి, తప్పిపోయిన వ్యక్తి వివరాలు మరియు ఫోటోలను స్థానిక పత్రికలు, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ క్రమంలో పిచుకలపాడు ప్రాంతానికి చెందిన బనోత్ ఆనంద్ అనే ఆటో డ్రైవర్, రాజుపేట కాలనీలో ఆటో నడుపుతున్న సమయంలో ఒక వ్యక్తిని గమనించాడు. అతను ముందుగా వాట్సాప్ గ్రూప్‌లలో చూసిన తప్పిపోయిన వ్యక్తి ఫోటోతో పోల్చి అదే వ్యక్తి అని గుర్తించాడు.తక్షణమే పోలీసులకు సమాచారం అందించి, తన ఆటోలో ఆ వ్యక్తిని భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించాడు.ఆటో డ్రైవర్ చేసిన సేవను అభినందిస్తూ సీఐ నాగరాజు మరియు ఎస్సై జి. స్వప్న అతనిని ప్రశంసించి నగదు పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై స్వప్న మాట్లాడుతూ, ప్రజలు పోలీసులకు సహకరించడం ద్వారా ఇలాంటి ఘటనల్లో వేగంగా పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు, పురస్కారం అందజేయబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## భద్రాచలంలో సెషన్స్ కోర్టు ఏర్పాటు

# చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి వినతి

### న్యాయ సేవల విస్తరణకు భద్రాచలం బార్ అసోసియేషన్ కీలక అడుగు

### మణుగూరు--భద్రాచలం కేసుల సమస్యపై హైకోర్టు దృష్టికి వినతి

భద్రాచలం, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ):

భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ గారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, భద్రాచలం ప్రాంతంలో న్యాయ సేవల అభివృద్ధికి సంబంధించిన ముఖ్య వినతిని సమర్పించారు.ప్రస్తుతం భద్రాచలం మరియు మణుగూరు పరిధిలోని కేసులు దూర ప్రాంతాలకు తరలించబడుతున్న నేపథ్యంలో, స్థానిక ప్రజలు మరియు న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బార్ అసోసియేషన్ ప్రతినిధులు న్యాయమూర్తికి వివరించారు. ముఖ్యంగా మణుగూరు ప్రాంతాన్ని భద్రాచలం జూరిస్డిక్షన్ పరిధిలో చేర్చి, ఇక్కడే ఒక సెషన్స్ కోర్టు లేదా కనీసం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయడం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి భీమపాక నగేష్ వినతిని శ్రద్ధగా ఆలకించి, సమస్య ప్రాముఖ్యతను గుర్తించి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాస చారి, సంయుక్త కార్యదర్శి తాత లలిత, లైబ్రరీ కార్యదర్శి పగడాల కవిత, సాంస్కృతిక కార్యదర్శి కోర్స కృష్ణార్జునరావు తదితరులతో పాటు సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రమణరావు, కోట దేవదానం, గోడపర్తి నాగరాజు, ఎస్.కే. అక్తర్, పోకల మోహన్ కృష్ణ, ధనసరి మూర్తి, రవితేజ, ఆశ్రిత పాల్గొన్నారు.భద్రాచలం ప్రాంతంలో న్యాయ సేవలను బలోపేతం చేయడానికి ఈ చర్యలు కీలకమని, స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో

# విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విస్తృత కార్యక్రమం

### ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు చైతన్యం

### రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపు

భద్రాచలం, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు భద్రాచలం మండల విద్యా అధికారిణి (ఎంఈఓ) టి. రమ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సిగ్నల్ నియమాలను పాటించడం వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు సూచించారు.అనంతరం విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, ట్రాఫిక్ నియమాలను పాటించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా ఇతరుల భద్రతను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.అలాగే తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సమాజంలో క్రమశిక్షణ పెంపొందించడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సిఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులపై వివరణ ఇచ్చి, వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, ఎస్ఐలు సతీష్, స్వప్న, రామకృష్ణ, ట్రాఫిక్ పోలీసులు, ఇతర పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విద్యాశాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయడం విశేషం.మొత్తంగా ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల చైతన్యం పెరిగి, సమాజంలో రోడ్డు భద్రతపై సానుకూల మార్పు తీసుకురావడానికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ

## జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( ప్రజా ప్రతిభ ):**

విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్--అ లైవ్" కార్యక్రమం సందర్భంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు బంధువులు ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గుర్తు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జీబ్రా క్రాసింగ్ వినియోగం రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు పట్టణాల్లో ర్యాలీలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్--అ లైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు

## ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత వేగంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి, కొత్తగూడెం ( ప్రతినిధి ప్రజా ప్రతిభ ):**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మేరకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు వేగంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సుజాతనగర్ మండలం మర్రి తండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు.గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక

# శ్రీమంతుల కార్యక్రమం ఘనంగా నిర్వహణ

### ముదిరాజ్ బజార్‌లో సామూహిక శ్రీమంతుల వేడుకలు

### అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి వార్డు మెంబర్ రాజీవ్



**భద్రాచలం, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ):**

భద్రాచలం పట్టణంలోని ముదిరాజ్ బజార్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీల కోసం నిర్వహించిన సామూహిక శ్రీమంతుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు మెంబర్ బొంబోతుల రాజీవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమవరపు వెంకటరెడ్డి కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా బొంబోతుల రాజీవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణతో పాటు సంప్రదాయ విలువలను కాపాడేలా సామూహిక శ్రీమంతుల కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో శ్లాఘనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు తల్లి మరియు శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.అలాగే ప్రతి గర్భిణీ మహిళ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అనసూయ, కార్యకర్తలు విజయ, టీచర్ కృష్ణయ్యతో పాటు కాలనీ వాసులు, గర్భిణీ స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# వారాంతపు సంత బహిరంగ వేలం పాట

### - పీసా చట్టం 1996 ప్రకారం షెడ్యులు తెగల (యస్.టి) మాత్రమే అర్హులు

### - 5000 అక్షరాల ఐదు వేలు డిపాజిట్

### - సర్పంచ్ కోర్సా చంద్రలేఖ




**ములకలపల్లి , ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 228 క్రింద కౌలుకిచ్చు అధికారమును పురస్కరించుకొని సిక్షన్ 79 క్రింద జారి చేయబడిన జి.వో. ఎం. ఎస్. నెం 496 తెలంగాణ పంచాయతీ చట్టం ది. 18/4/2018 ను మరియు పీసా చట్టం అనుసరించి జారీ చేయనైనది. సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతి ములకలపల్లి వారిచే 2026-27 సంవత్సరంలో వారాంతపు సంత ప్రతి సోమవారం నిర్వహించు హక్కును బహిరంగ వేలం ద్వారా ది. 20/04/2026 రోజున సోమవారం ఉదయం 11.00గం. లకు గ్రామపంచయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి సమక్షం లో నిర్వహించబడును.బహిరంగ వేలమునకు నిబందనలు వేలంపాటలో పాల్గొను వారు గ్రామపంచాయతికి ఏవిధమైన బకాయిలు ఉండరాదు. పాట కాలపరిమితి 20/04/2026 నుండి 31/03/2027 వరకు మాత్రమే. పీసా చట్టం 1996 ప్రకారం షెద్యులు తెగల (యస్.టి) వారు మాత్రమే పాల్గొనుటకు అర్హులు. పాట సమయములో రూ 5000 అక్షరాల ఐదు వేలు డిపాజిట్ కట్టి పాల్గొనగలరు.వేలం పొందిన పాటదారుడు వేలం ముగిసిన వెంటనే వేలం ధర మొత్తం ఒకేసారి చెల్లించవలయును.మొదటి మరియు రెండవ హెచ్చు పాట ధారవాతు వెంటనే తిరిగి చెల్లించబడదు.మొదటి హెచ్చు పాట దారులు నిబంధనల మేరకు వేలం పైకమును చెల్లిందని యడల రెండవ పాట దారునకు వేలం హక్కులను అప్పగించబడును సంత ప్రతి సోమవారం నిర్వహించబడును మరియు పాటదారు సంత జరుగు స్థలమును శుభ్రపరచవలయును. గ్రామపంచాయతీ నిర్ధారించిన రేట్ల ప్రకారం మాత్రమే వసూలు చేయవలెను అనే నిబంధనలు పాటించాలని, సంతపై పూర్తి హక్కులు గ్రామపంచాయతీ ములకలపల్లి కు చెంది ఉంటాయి. ప్రకృతి వైపరిత్యాలు మరియు బందులకు గ్రామపంచాయతీ ఎలాంటి భాద్యత వహించదు మరియు ఎటువంటి నష్టపరిహారం చెల్లించబడదు. హోటల్లు 100, కిరాణం 100,కూరగాయలు 100,చేపలు 100, మాంసం దుకాణాలు 150, ఇతరములు 50 రూపాయలుగా ధరలు నిర్ణయించడం జరిగిందని ములకలపల్లి మేజర్ సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, సెక్రటరీ చేకూరి రవి ప్రకటన ద్వారా తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో సీపీఐ మండల

# కార్యదర్శి ఓర్సు రమేష్ దుర్మరణం..

### సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు..



**తల్లాడ ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ ):**

సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ (48) బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తల్లాడలోని తన ఇంటి వద్ద నుండి మామిడితోట పనుల నిమిత్తం నరసింహారావుపేట ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆ గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఆగి ఉన్న ఆయనను వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కొద్ది దూరంలో పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్, తాటి వెంకటేశ్వరావు, దండు అదినారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఎబు, యామల గోపాలరావు, తమ్మిసెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు ఆయన పార్దేవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, షేక్ ఈసు చల్ల నాగులు సరికొండ శ్రీనివాసరాజు గుంటుపల్లి వెంకటయ్య రాయల నరసింహారావు తమ్మిశెట్టి నరసింహారావు, గోపాల్ రెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, నరసింహారావు తదితరులు నివాళులు అర్పించారు. తొలుత తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీతో కన్నీటి వీడ్కోలు పలికారు. జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు. ప్రైవేట్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ సభ్యుడుగా ఉండటంతో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

# దాన్యం కొనుగోలు ప్రారంభించాలని సిపిఎం డిమాండ్



**అశ్వాపురం - ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)**

ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి సిపిఎం డిమాండ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి జీవిజిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సబ్బిరెడ్డి డిమాండ్ చేశారు.కొనుగోలుకేంద్రాలు అలకారప్రాయంగావున్నాయి. అశ్వాపురం మండలం రామచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. గత 15 రోజులుగా సుమారు 50 మంది రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తెచ్చి ఆరబోసారని అయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు, గానీ వ్యవసాయ సొసైటీ అధికారులు గాని ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని రైతులు సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణంలో మార్పులు వస్తున్నాయని అకాల వర్షాలు సంభవిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండలకు తేమశాతంబాగతగ్గిపోయి,దాన్యం మరింత పొట్లిపోయితూకం తగ్గి రైతులునష్టపోతారాని ఝజూఎపెర్కొన్నది. జిల్లాలోని వ్యవసాయ మంత్రి ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడం అత్యంత దురదృష్టకరమని సిపిఎం పేర్కొన్నది. రైతులతో మాట్లాడిన అనంతరం సిపిఎం నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ గారికి ఫోన్ చేసి రైతులు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు .వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని లేదంటే రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి వస్తుందని జెసికి తెలిపారు .స్పందించిన జెసి రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా వెంటనే ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యక్షంగా పోరాటం నిర్వహిస్తామని సిపిఎం నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి రైతులు పగడాల శ్రీనివాస్ రెడ్డి ఎం సుధాకర్ రెడ్డి కె. ఎల్లారెడ్డి ఎం సమ్మిరెడ్డి రామన్న తదితరులు

# రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏప్రిల్ 15 ,(ప్రజా ప్రతిభ):**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు... ఈ కార్యక్రమంలో పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్ ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీడీవో అప్పారావు , సీఐ నాగరాజు రెడ్డి , స్టేషన్ హౌస్ ఆఫీసర్ యయాతి రాజు తదితరులు పాల్గొన్నారు...



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
గురువారం
16 ఏప్రిల్ 2026

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**-ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలి**

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష**

**-పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్, ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో జరిగిన కార్యక్రమం లో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లోని వాసవి ఫంక్షన్ హాల్ లో బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారుల తో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల కు సంబంధించి పూర్తయిన ఇల్లు పెండింగ్లో ఉన్న ఇళ్ల వివరాలు ఆలస్యం ఎందుకు అవుతుంది అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2004 లో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని అన్నారు. అప్పటిలోనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ అర్హులైన నిరుపేదలకు అందించాలని ఇందిరమ్మ త్వరగా పూర్తిచేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సకాలంలో టోకెన్లు జారీ చేసి ఇల్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడంలో బిల్లుల జాప్యం జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల జాప్యంపైకరకగూడెం ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించిన ఇల్లు నిర్మాణం లో జాప్యం జరిగిన నేపథ్యం లో ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక జీరో దందా అని కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు




స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు



జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఇంటర్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విజయలక్ష్మిని సన్మానించిన లక్ష్మణ్. రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన లక్ష్మణ్ నాయక్. చిన్నప్పటినుండి విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ఇందుకు నిదర్శనం రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామపంచాయతీ నర్సింగ్ తండాకి చెందిన విజయలక్ష్మి అని అదే నర్సింగ్ తండాకు చెందిన అరబిందో ఫార్మా కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ జటావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గోపాల్ పేట ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యనభ్యసించి బైపీసీలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించిస్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మణ్ తన సొంతంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా విజయలక్ష్మికి అందజేశారు. ముమ్మందు కూడా విద్యలో మంచి మార్కులు సాధించిన వారికి తనవంతు సహాయం అందిస్తానని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరాలి

**- స్టేట్ ఫస్టు ర్యాంకర్ ను సన్మానించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**



కల్వకుర్తి ఏప్రిల్ 15, ( ప్రజా ప్రతిభ ) ;

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఊర్కొండ మండలంలోని ఉరుకొండ పేట గ్రామానికి చెందిన అబ్దుల్ సమీ కుమార్తె కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గల్స్ జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్ విద్యార్థిని షగఫ్తనాజ్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి ఫస్టియర్ విభాగంలో 440 కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ ఫస్టు ర్యాంకర్ షగుఫ్తనాజ్ , హాజీరా ఉన్నీసా ,సహాస్ర లను కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూ ల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మన్న సత్యం ని అభినందించారు. క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత రక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కల్వకుర్తి ఏప్రిల్ 15,( ప్రజా ప్రతిభ )



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత రక్షణ పై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనము, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణలో పోలీస్, రవాణా శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్" పేరుతో ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత రక్షణ,మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలపై విద్యార్థుల్లో చైతన్యం పెంచి, ప్రమాదాలను తగ్గించడమే దీని ముఖ్య ఉద్దేశం . అని ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, పాఠశాలప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఎస్సై కృష్ణ దేవ , ఏఎస్ఐ లచ్చి నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది ,గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్టగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ మరియు సోషల్ మీడియా కమిటిల ఎన్నిక

**మిట్టగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ మరియు సోషల్ మీడియా కమిటిల ఎన్నిక**

**మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నుకున్న యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మిట్టగూడెం సర్పంచ్ జిమ్మ ఝాన్సీ ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి**

అశ్వాపురం -ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామపంచాయతీలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి , జిల్లా యూత్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరపరెడ్డి తరుణ్ రెడ్డి మరియు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ఓరగంటి బిక్షమయ్య గార్ల ఆదేశాల మేరకు నేడు మిట్టగూడెం పంచాయతీలో సర్పంచ్ జిమ్మ ఝాన్సీ, ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అశ్వాపురం మండలం యూత్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ, సోషల్ మీడియా కమిటీలు ఎన్నుకున్న యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ అనంతరం సర్పంచ్ జిమ్మ ఝాన్సీ-జంపయ్య, ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి గార్లని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీలుగా ఎన్నుకున్న సభ్యులు గ్రామ యూత్ అధ్యక్షుడు జిమ్మా బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఇర్పా రాకేష్,మీడియం రాజేష్, సెక్రటరీ వేముల హేమంత్, జనరల్ సెక్రెటరీ పరిష్కా ఆదినారాయణ, సోషల్ మీడియా సభ్యులుగా అందాల సురేష్ గ్రామస్తులు లింగమల్ల శేఖర్, కనితి రాజగోపాల్వర్మ, వేల్పుల శ్రీను, జిమ్మా రాము, చాప కార్తీక్ తదితరులు పాల్గొన్నారు




# రోడ్డు భద్రత దినోత్సవం- పాఠశాల విద్యార్థుల మానవహారం




అశ్వాపురం - ఏప్రిల్ 15 (ప్రజాప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా అశ్వాపురం మండలం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ అశ్వాపురం పాఠశాల విద్యార్థులు, అశ్వాపురం అంబేద్కర్ సెంటర్లో రోడ్డు భద్రత దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 15 న రహదారుల భద్రత నియమాల గురించి తెలియజేయడం కొరకు పాఠశాల నుండి ర్యాలీ, మానవహారం,రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయడం మరియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచి గౌరవనీయులు సదర్ లాల్ గారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఉంటే వెనక తల్లిదండ్రులు కూర్చుంటున్నారు. ఇది రోడ్డు నియమాలకు వ్యతిరేకం. మద్యం సేవించి వాహనాలు నడిపి వారి కుటుంబాలకు దూరమవుతున్నారని ద్విచక్ర వాహనాలపై ముగ్గురు నుంచి నలుగురు ప్రయాణిస్తున్నారని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, ఇలా చేయటం వారి ప్రాణాలకు ముప్పు అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని వారి కుటుంబాలను కాపాడుకోవచ్చని తెలియజేస్తూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అశ్వాపురం మండలం ప్రజానీకానికి తెలియజేశారు. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యోగితా వేణి గారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు పాఠశాలలకు పిల్లలను తీసుకువచ్చేటప్పుడు హెల్మెట్ ధరించి తీసుకురావాలని, రోడ్లపై పిల్లలు ఆటలాడకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పాఠశాల పిల్లలు వాహనాలు నడపరాదని ,రోడ్డుకు ఎడమ వైపు మాత్రమే నడవాలని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే దాటాలని రహదారి నియమాలను తెలియజేశారు. తర్వాత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ శ్రీను గారు చేయించడం జరిగింది. తర్వాత మెయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించి పాఠశాలకు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ వారు,విద్యార్థులు మరియు పంచాయతీ శాఖ వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. పాఠశాల యందు ??విద్యార్థులకు రోడ్డు భద్రత- మన బాధ్యత పై వ్యాసరచన??రోడ్డు ప్రమాదాలు -నివారణ పై వక్తృత్వం ??తండ్రికి తప్పక హెల్మెట్ ధరించమని తనకు ,అమ్మకు కూడా హెల్మెట్ కొనివ్వమని తమ తండ్రికి కుమార్తె/కుమారుడు వ్రాయు లేఖ??రోడ్డు భద్రతపై విద్యార్థులు ప్రత్యేకంగా షార్ట్ ఫిలిమ్స్, రోల్స్ సూట్ చేయించడం జరిగింది మరియు బహుమతులు అందజేయడం జరిగింది.



# ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు

## మహమ్మద్ జావేద్ మృతి పై సంతాపం వ్యక్తం చేసిన వైరా మండల కాంగ్రెస్ నాయకులు...

**జిల్లా మంచి నాయకుని కోల్పోయింది...పువ్వాళ్ల దుర్గ ప్రసాద్..**

**కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్...**

ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ)

బుధవారం రోజు మధ్యాహ్న సమయంలో సూర్యాపేటకు దగ్గర ప్రాంతంలో ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ప్రమాదానికి గురై మృతి చెందారు. హైవేపై వెళ్తుండగా డివైడర్ను ఢీకొనడంతో కారు పల్టీలు కొడుతూ ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే మృతి చెందారు ఆయన మృతికి వైరా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు



# సబ్ స్టేషన్ల నిర్మాణాలకు భూమిపూజ చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

దమ్మపేట ఏప్రిల్ 15,( ప్రజా ప్రతిభ):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సుమారు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ, సబ్ స్టేషన్ల సంఖ్య పెంచడం ద్వారా రైతులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అడిగిన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. గండుగులపల్లి గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా మరో వెయ్యి ఇళ్లను కేటాయించినట్లు చెప్పారు. అలాగే, అరణ్య హక్కుల చట్టం ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద పట్టాలు పొందిన గిరిజన రైతులకు విద్యుత్ అందుబాటులో లేని ప్రాంతాల్లో "ఇందిరా సౌర జల వికాసం" పథకం ద్వారా సోలార్ విద్యుత్‌తో పాటు బోర్లు, లింకులర్లు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌తో "ఇందిరమ్మ జీవిత భీమా" పథకాన్ని ఈ ఏడాది జూన్ 2న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" నిర్మాణం చేపడుతున్నామని, ఒక్కో పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు వివరించారు. అశ్వారావుపేటలో నిర్మించనున్న పాఠశాల భూమిపూజకు స్వయంగా హాజరవుతానని తెలిపారు. అలాగే, అశ్వారావుపేటకు నూతన విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, విద్యుత్ శాఖ అధికారి వరుణ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్‌తో మార్పు

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## వనపర్తి జిల్లాల్లో రోడ్డు భద్రత వారోత్సవాలు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత వారోత్సవాలను పోలీసు శాఖతోపాటు రోడ్డు తెలంగాణ రోడ్డు రవాణా శాఖ తోపాటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీలు ,మనవ హారాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ముఖ్యంగా యువతను చైతన్యం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రాణనష్టాన్ని తగ్గించడానికి చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రత్నం, టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, రూరల్ ఎస్సై రిషికేశ్, తో పాటు జిల్లాలోని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆత్మకూరు ఎస్సై జయన్న, పానగల్ ఎస్సై కురుమయ్య తో పాటు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతను పెంచడానికి ప్రమాదాలను తగ్గించడానికి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ప్రతి ఒక్కరు కూడా వాహనం నడిపే ముందు హెల్మెట్ ధరించాలని సీటు బెల్టును తప్పకుండా వాడాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పోలీసులు తెలియజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రధాన ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నారు. మద్యమం సేవించి వాహనాలు నడపడం త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్సు లేకుండా మైనర్ డ్రైవింగ్ తదితర విషయాల పైన విద్యార్థులకు యువకులకు రోడ్డు భద్రత వారవ స్థానం సందర్భంగా సూచనలు సలహాలు అందిస్తున్నారు. వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజపేట పెట్రోల్ బంక్ సమీపంలో వనపర్తి రూరల్ ఎస్సై రిషికేశ్ తో పాటు డి సి ఆర్ బి డి.ఎస్.పి బాలాజీ నాయక్, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని కుటుంబాల జీవిత చరిత్రను భవిష్యత్తును క్లుప్తంగా వివరించారు, ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోని ఉందన్న విషయం ప్రతి ఒక్కరు గమనించాలని గమనిస్తానానికి చేరుకోవడం కంటే మన కుటుంబాల వద్దకు సురక్షితంగా చేరుకోవడం ముఖ్యమని వివరించారు, అతివేగం వల్లనే అతి ప్రమాదం పొంచి ఉందని సంగతి ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై రిషికేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.




# వనపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేయని ఫ్యాన్లు

## ప్రజా ప్రతిభ వార్తకు స్పందన

## స్పందించిన డిపో మేనేజర్ తిరుగుతున్న ఫ్యాన్లు

## ప్రయాణికులకు ఊరట

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)



ఎండలు దంచి కొడుతున్న సందర్భంలో వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు ఉక్కు పోత తో చంటి పిల్లలు తల్లడిల్లుతున్న విషయం ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతినిధి ప్రచురించిన కథనాన్ని స్పందిస్తూ వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది హుటా హుటిన వనపర్తి ఆర్టీసీ బస్టాండులో పనిచేయకుండా ఉన్న ఫ్యాన్లను వెంటనే మరమ్మతు చేయించి ప్రయాణికులకు ఊరట కల్పించారు. ఎండ వేడిమికి తట్టుకోలేక పసిపిల్లల రోదనలు వినిపిస్తున్న దృశ్యాన్ని పూసగుచ్చినట్లు అధికారుల దృష్టికి తేవడం వల్ల ఆర్టీసీ బస్టాండ్ లో నిరుపయోగంగా ఉన్న ఫ్యాన్లు అనే అంశంపై స్పందిస్తూ ఆర్టీసీ అధికారులు ఫ్యాన్లను మరమ్మత చేయించడం వల్ల వివిధ గ్రామాలకు పట్టణాలకు గమ్యస్థానాలకు చేరుకోవడానికి బస్సుల కోసం వేచి చూస్తున్నా ప్రయాణికులకు ఎంతో ఉపయోగం కలిగింది. ఎండాకాలం దృష్ట్యా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని కేవలం ఆదాయంపై ఉన్న శ్రద్ధ ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులపై ఎందుకు లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్న విషయాన్ని సంబంధిత ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకుపోవడం వల్ల సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయమని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండులో తాగునీటి వసతి తో పాటు మరుగుదొడ్లు ప్రయాణికుల సౌకర్యం కోసం ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నిరంతరం బస్టాండ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని వివిధ గ్రామాల ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించి చేతులు దులుపుకోవడం కంటే ప్రయాణికుల సంక్షేమం కోసం చేపట్టవలసిన అనేక ప్రధాన అంశాలను గుర్తించి బస్టాండ్ లో నకిలీ వాటర్ తో పాటు తిను బండారాలు విక్రయిస్తున్నారని విచ్చలవిడిగా నకిలీ విక్రయాలు వ్యాపారం జరుగుతున్న కూడా పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి నకిలీ తినుబండారాలను అరికట్టాలని బస్టాండ్ లో ప్రయాణికులకు పూర్తి వసతులు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నా వాహనం "నా ఇష్టం"

# తప్పుడు నెంబరు జెసిబితో మైనింగ్ దందా పై ఆరోపణలు?

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం శిఖర్‌గాని పల్లి గ్రామంలో అక్రమ మైనింగ్ దందా కొనసాగుతోందన్న ఆరోపణలు వెలువడ్డాయి. అయితే గ్రామానికి చెందిన నరసింహ స్వామి అనే వ్యక్తి ౹టీ ఎస్ 06 ఈ జడ్ 54443 నెంబర్‌తో జేసీబీ వాహనాన్ని ఉపయోగిస్తూ తప్పుడు నెంబర్‌తో మైనింగ్ కార్యకలాపాలు,నిర్వహిస్తున్నట్లు,స్థానికులు,ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత,అధికారులు,పట్టించుకోకుండా చూసీ చూడనట్టుగా,వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "నా వాహనం, నా ఇష్టం" అన్నట్లుగా నరసింహ స్వామి వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై శిఖర్‌గాని పల్లి గ్రామానికి చెందిన మండ్ల స్వామి జడ్చర్ల సీఐ కమలాకర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ,



ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ విచారణను తప్పుదారి పట్టిస్తున్నాడని కూడా ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో మైనింగ్ , రెవెన్యూ శాఖ, రోడ్డు రవాణా అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ముచ్చర్ల జనార్దన్ రెడ్డిని

# విమర్శిస్తే ఊరుకునేది లేదు

- బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 15, ( ప్రజా ప్రతిభ ) ;

బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత హామీలు ఆరోగ్యారెంటీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశారని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలియజేశారు . ముచ్చర్ల జనార్దన్ రెడ్డి భూములు కబ్జా చేశారని మాట్లాడుతున్నారని దమ్ముంటే నిరూపించాలని, గాలి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని బిజెపి నాయకులు అన్నారు. ఏనాడు మండలం గురించి పట్టించుకోని నాయకులు ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో లక్షల రూపాయల. నిధులతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మీద నిందలు వేస్తే సహించేది లేదని, అవినీతి చేసినట్లు దమ్ముంటే నిరూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని. ఈ విషయాలన్నీ ప్రతి గడపకు చేరే విధంగా ప్రచారం నిర్వహిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుశురాం బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ



మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,

వరి ధాన్యం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ కోరారు. బుదవారం ఆయన గ్రామంలోనీ స్వర్ణ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దూర ప్రాంతానికి ధాన్యం తరలించి దళారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా గ్రామంలోనే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోనీ మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ రాంరెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు స్రవంతి,నవనీత, మంజుల,సుశీల,

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ



మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,

వరి ధాన్యం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ కోరారు. బుదవారం ఆయన గ్రామంలోనీ స్వర్ణ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దూర ప్రాంతానికి ధాన్యం తరలించి దళారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా గ్రామంలోనే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోనీ మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ రాంరెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు స్రవంతి,నవనీత, మంజుల,సుశీల, రైతులు,హమాలీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉరేసుకొని యువతి అత్మ హత్య

మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,



తల్లిదండ్రులు మందలించారని ఉరేసుకొని యువతి అత్మ చేసుకున్న సంఘటన దూలిమిట్ట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దూలిమిట్ట మండల కేంద్రానికి చెందిన సుందరగిరి బాబు లక్ష్మీ దంపతుల పెద్ద కూతురు శిల్పా (20) అనే యువతి గత 4నెలల నుండి కొత్తూరులోని ఫిషర్ సైంటిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనులు చేస్తున్న క్రమంలో ఈ నెల 12 వ తేదీన వివాహ విషయం మాట్లాడుదాం ఇంటికి రావాలని తల్లిదండ్రులు తెలపడంతో 13 న ఇంటికి వచ్చిన సుందరగిరి శిల్పా నేను పని చేసే దగ్గర ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నానని తల్లి దండ్రులతో చెప్పగా తీవ్రంగా మందలించి తల్లిదండ్రులు వారి పనులపై బయటికి వెళ్లి పోయారు. దీంతో సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు కూతురు శిల్పా ఇంట్లో దూలానికి ఉరేసుకొని అత్మ హత్య చేసుకున్నట్లు మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,

ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దు అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతులను కోరారు. బుధవారం మద్దూరు కేంద్రంలో ఐ కె పి అద్వర్యంలో ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలని కోరారు. ఈకార్యక్రమంలో మద్దూరు, బెక్కల్ గ్రామాల సర్పంచులు దామెర మల్లేశం, రేణుక రాములు, మాజీ ఎంపీపి బద్దిపడిగే కృష్ణారెడ్డి,ధూళిమిట్ట మండల పార్టీ అధ్యక్షుడు మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం,తహసీల్దార్ రహీమ్, ఎంపిడిఓ రామ్ మోహన్, ఏ పి ఏం ప్రకాశం, సి సి మహేందర్, ఆయా గ్రామాల సర్పంచులు రేణుక కనకరాజు,శనిగరం సత్యనారాయణ,సునీత మనోహర్,ఉప సర్పంచులు బెడద శివ కుమార్, భారత్ రెడ్డి, రఘు,మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాముడు, నాయకులు పుట్ట వేంకట రమణరెడ్డి,చంద్రశకర్, ఆయా గ్రామాల నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు, హమాలీ కార్మికులు,పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన

# ప్రగతి ప్రణాళికపై సమావేశం



మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమంలో భాగంగా నేడు 16న ఏప్రిల్ 2026 రోజున ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయం మద్దూరులో మండల సభ నిర్వహించబడును. ఈ కార్యక్రమమునకు మండల పరిధిలో గల అందరు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు హాజరు కావాలని ఎంపీడీవో రామ్ మోహన్ తేలిపారు. ఈ మండల సభ నిర్వహణ కోసం బుదవారం మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో ఎంపీడీవో రామ్మోహన్ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏజి.రహీం,ఎంఈఓ వరదరాజులు, ఏవో రామకృష్ణ,ఎంపీఓ వెంకటేశ్వర్లు,మద్దూరు, లద్నూరు వైద్యాధికారులు రజిత,మహేందర్, ఇరిగేషన్ ఏఈ సతీష్, ఏపీఎం ప్రకాశం గారు, హౌసింగ్ ఏఈ చిన్ను సహని, ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ మరియు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రేబర్తిలో మద్యపాన నిషేధం ప్రారంభం

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు సర్పంచ్ శ్రీనివాస్

మద్దూరు ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ/జాకబ్,



గత శుక్రవారం మండలంలోని రేబర్తి గ్రామంలో మద్యపానం నిషేధం కోరుతూ గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులను మూసివేయాలని చేసిన తీర్మానం ప్రకారం బుదవారం ఉదయం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రేబర్తి గ్రామంలో బెల్ట్ షాపులను తనిఖీ చేసి వారి వద్ద ఉన్న మద్యం ను డబ్బులు ఇచ్చి తీసుకొని, తిరిగి వైన్స్ కు అప్పగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ నిరాటి శ్రీనివాస్ తెలిపారు. ఇకనుండి గ్రామంలో మద్యపానం అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బియ్య రమేష్,వార్డు సభ్యులు, మహిళా సంఘులు,ఏఎన్ఎం కార్యకర్తలు,నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు మొబైల్స్

# విద్యార్థులకి యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చేర్యాల ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ



చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు అదేవిధంగా స్కూల్ పిల్లలకి యూనిఫామ్ లుజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు 8వ పోషణ పక్వాడ ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చేర్యాల లో హృదయస్పర్శి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషణ, విద్యా సేవలను మరింత బలోపేతం చేయడానికి ఈ మొబైల్స్ ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అన్నప్రాసన ఆహారం అదేవిధంగా అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు సంతోషంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకం చేశారు. పోషణ పక్వాడ ఏప్రిల్ 9 నుంచి 23 వరకు లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ద్వారా బాల్య పోషణ, ప్రారంభ విద్యా సేవలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పిల్లల ఆరోగ్యం, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం, స్థానిక సంస్థలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మంచి కార్యక్రమం ద్వారా చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలు మరింత బలపడతాయని, చిన్నారుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ ఎం అరుణ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు పిల్లల తల్లులు మహిళలు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను

# ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

చేర్యాల ఏప్రిల్ 15 ప్రజాప్రతిభ



చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఐకెపి . పి ఎ సి ఎస్(ఇంటిగ్రేటెడ్ క్రాప్ ప్లానింగ్ – ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీలు) ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై, కేంద్రాలను ప్రారంభించారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక రైతులు, రైతు నాయకులు, మండల అధికారులు మరియు సహకార సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులకు ప్రయోజనం: ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభం వల్ల స్థానిక రైతులు తమ వడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుంది. మధ్యవర్తుల మధ్యలేకుండా నేరుగా ప్రభుత్వ/సహకార సంఘాల ద్వారా కొనుగోలు జరగడం వల్ల రైతులు మెరుగైన లాభాలు పొందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు, రైతుల సంక్షేమం కోసం అన్ని రకాల వడ్ల కొనుగోలు సకాలంలో జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం సిద్దిపేట జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని, ప్రభుత్వం మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# దివంగత పి ఆర్ టి యు ఉపాధ్యాయుడికి

## పి ఆర్టి యు సంక్షేమ సంస్థ ద్వారా లక్ష రూపాయల సాయం

## - సంఘ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం , ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేబర్తి గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఎంవి రమాకాంతారావు గత నెలలో దివంగతులైనారు. వారు పిఆర్టియు సంఘ క్రమశిక్షణ కలిగిన సీనియర్ కార్యకర్త మరియు క్రియాశీలక సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయులు వారికి పిఆర్టియు సంక్షేమ సంస్థ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు పి ఆర్ టి యు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం కీ:శే. రమాకాంతారావు నివాసంలో ఉపాధ్యాయుడి సతీమణి రమ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మరణం బాధాకరమని, పిఆర్టియు సంఘం ద్వారా ఉపాధ్యాయ కుటుంబానికి సంఘ పక్షాన సహాయం చేయడం ముఖ్య ఉద్దేశం అని, రమాకాంతారావు సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. వారి యొక్క కుటుంబ పెన్షన్ ,తదితర విషయాలన్నింటిలో పిఆర్టియు మర్కుక్ మండల శాఖ సహాయపడుతుందని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో దురదృష్టవశాత్తు ఈ విద్యా సంవత్సరంలో 8 మంది పి ఆర్ టి యు ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలవల్ల మరణించారని వాళ్ళందరికీ పి ఆర్ టి యు సంక్షేమ సంస్థ ద్వారా లక్ష రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని, ఆపదలో ఉన్నవారి కుటుంబాలకు ఆపన్న హస్తాన్ని పి ఆర్ టి యు సంక్షేమ సంస్థ ద్వారా అందిస్తున్నామని రమాకాంతారావు మృతి తీరని లోటని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చెక్కు పంపిణీ కార్యక్రమం పి ఆర్ టి యు మర్కుక్ మండల



అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నా రు.

## భారత ప్రభుత్వ హై లెవెల్

# కమిటీలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు చోటు

## ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య..

వికారాబాద్ ఏప్రిల్ 15 (ప్రజాప్రతిభ ):-

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ పక్షాన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హృదయపూర్వక శుభాకాంక్షలు. భారత ప్రభుత్వం ప్రకటించిన మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శత జయంతి హై లెవెల్ ఉత్సవ కమిటీ లో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ దేశంలోని ప్రముఖుల సరసన చోటు కల్పించడం యావత్ మాదిగ జాతి గర్విస్తుందిప్రధానమంత్రి అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవ కమిటీలో మాజీ రాష్ట్ర పతులు, ప్రధానులు, 34 మంది కేంద్ర మంత్రులు, 26 రాష్ట్రాల ముఖ్య




మంత్రులు, ఉప ముఖ్య మంత్రులు ఇందులో సభ్యులుగా ఉన్నారుఈ ఉత్సవాలు రెండు సంవత్సరాల పాటు కొనసాగ నున్నాయిఈ కమిటీ ప్రధానమంత్రి అధ్యక్షతన ప్రణాళికలు , విధానాలు ఆమోదం తెలపడం , వాటి అమలును ఈ కమిటీ పర్యవేక్షిస్తుందిమహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంత భావజాలాన్ని వ్యాప్తి చేసే సామాజిక ఉద్యమ కారుడి కేటగిరిలో ఈ స్థానం లభించడం ఎంతో గర్వకారణం అందుకు పద్మ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల కమిటీ పక్షాన, అణగారిన ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు

## నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చు

## కలెక్టర్ ప్రతిమా సింగ్.

## ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం

## ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా లోని మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్– ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు



నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు డిప్లొమా కోర్సులలో
# అనాథ, నిరుపేద బాలికలకు 70 శాతం సీట్లు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ (సడగ్వత్ హైదరాబాద్ యూసుఫ్‌గూడ లో డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరబడుతున్నాయి. సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (డిప్లొమా ఇండిస్ , డీసీసీ డెస్ దీయి విభాగాలలో 3 సంవత్సరాల ఫుల్-టైమ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయనీ,అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత 10ం2/కోర్సులు: సివిల్, సిఎస్ఈ, ఇసిఇ, ఇఇఇ (డి సి ఇ , డీసీసీడేస్ , దరఖాస్తు విధానం: తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సబీటెట్ ద్వారా ఆన్‌లైన్,పోలిసెట్ ద్వారా ప్రవేశాలు.సంప్రదించాల్సిన చిరునామా: యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్ - 500038.అధికారిక వెబ్‌సైట్: సడగత్తి .డితే .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ ..సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథ, నిరుపేద బాలికల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థ అని అన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు
# ఉన్నత చదువుల కోసం ఫీజు రాయితీలలో

## ధ్రువీకరణ పత్రాలు ఎంతో కీలకం కలిగి ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.






మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

241 తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు క్యాస్ట్ ఇన్కమ్ బర్త్ సర్టిఫికెట్స్ మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో తూప్రాన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్, బర్త్ సర్టిఫికెట్లను తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డిసంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి పదవ తరగతి చదువుతున్న 241 విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి ధీటుగా నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తుందని దానికి అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈరోజు మీరు పొందిన సర్టిఫికెట్లు ఫీజు రాయితీలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను విరిగా పాఠశాలకు పంపించి చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ ,ఎం.ఈ.ఓ సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు
# బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చు

## కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు..
## ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం
## ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి.

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్ ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ )



మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్- ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

## ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు కృషి
## ప్రజలందరి ఆరోగ్యంగా ఉండేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చొరవ...
## ఎమ్మెల్యే పనితీరుతో హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు
## ప్రజల పద్ధతులు కల్పన కోసం నిరంతరం కృషి చేస్తా....
## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్.

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్. ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండి సుఖ సంతోషాలతో జీవించాలనే ఉద్దేశంతో విద్య వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారి ప్రత్యేక తర్వాత మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో పరికరాల కోసం 3కోట్ల 17 లక్షల 80వేల 979 రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రతిక్షణం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నానని అన్నారు. నియోజవర్గ ప్రజలకు మంచి వైద్యం, విద్య అందించాలనే ఉద్దేశంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాలు ఇతర అవసరాలకు కోసం విధులుమంజూరు చేయించడం జరిగిందని అన్నారు. తనను నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సంక్షేమమే ధ్యాయంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తాను గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కోట్ల నిధులు రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్న రోహిత్ రావు ను ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి కృషితో నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించే విధంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రజల అన్న దండలతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చూపుతానని అన్నారు. అనునిత్యం పేదలకు వైద్య, విద్య అందిస్తానని ఎన్నో సమావేశాలు చెబుతూ అదే అదే రీతిలో వైద్య, విద్య అందించి

# కుమారస్వామి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా క్లెయిమ్ అందజేత



ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):

ఇటీవల ములుగు జిల్లా, వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జనుగాం కుమారస్వామి దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు డి.ఓ బండి నర్సయ్య ముప్పైవేల వార్షిక ప్రీమియంతో పాలసీ చేయించారు.రెండు సంవత్సరాలు పాలసీ చెల్లించడం జరిగింది.వారి పాలసీకి సంబంధించిన బీమా మొత్తం ఐదు లక్షల నలభై వేల రూపాయల(5.40 లక్షల) క్లెయిమ్ వారి నామినీ అయినా జనుగాం శోభ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ డిఎం వరప్రసాద్ మాట్లాడుతూ జీవితబీమా పాలసీ అనేది ఈరోజుల్లో చాలా అవసరం అని, కుటుంబానికి ఆర్థిక రక్షణ గా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు, ప్రశాంత్, రాజుకుమార్, మధు, రంజిత్, నవీన్ మరియు గ్రామ పెద్దలు దేవేందర్ రెడ్డి, గుజ్జ వెంకటేశ్వర్ రావు,వెంకట్ రెడ్డి, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా

## వాహన దారులు రోడ్ భద్రత నియమాలు తూ.చ. తప్పకుండా పాటించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ)

సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా ఇస్తుందని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన " అరైవ్ - అలైవ్ " కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలతో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేసి కుటుంబానికి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా

ఈ నెల 16న మండల కేంద్రాలు, మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, ముఖ్యమంత్రి సందేశం అందరికీ వినిపించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు,జిల్లా పౌరసరఫరాల మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి, నీటి పారుదల శాఖ ఈఈలు, విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ పీడీ, జిల్లా ఉద్యానవన అధికారి, సి.పి.ఓ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ, డి.పి.ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామపంచాయతీ సిబ్బంది

# నిర్లక్ష్యంతో బాలుడు మృతి

- అభం శుభం తెలియని బాలుడు చనిపోవడం బాధాకరం

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి: గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ )

గోవిందరావుపేట మండలం కేంద్రంలోని తారకరామ కాలనీకి చెందిన గ్రామీణ వైద్యులు, ఇరుగు శ్రవణ్, కుమారుడు ఇటీవల జరిగిన దుర్ఘటనలో మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మద్దతుగా నిలుస్తూ సంఘ సభ్యులు మృత బాలుడికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం, సంఘం తరపున బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు రూ.15,000 నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి బొబ్బ మాట్లాడుతూ, గోవిందరావుపేట గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒక నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే క్రింది చర్యలు చేపట్టాలని సంఘం తరపునవిజ్ఞప్తి చేశారు:- బాధిత కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి- కుటుంబంలోని పిల్లలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అందించాలి- కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వెంటనే చేపట్టాలిఅదనంగా, ఈ ఘటనకు బాధ్యులైన గ్రామపంచాయతీ సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రిగా ఉన్న మంత్రి సీతక్క గారు చొరవ చూపించి, ఈ పేద కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి బొబ్బ, ఉపాధ్యక్షుడు డాక్టర్ బుర్రి శ్యాంబాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ యానాల వెంకటరెడ్డి, డాక్టర్ పెండెం హేమాద్రి, అలాగే సంఘ సభ్యులు డాక్టర్ కళ్యాణపు వేణుగోపాల్, డాక్టర్ వేముల కర్ణాకర్, డాక్టర్ మధ్యబోయిన సాంబయ్య, డాక్టర్ గోపిశెట్టి ఐలయ్య, డాక్టర్ దీపాక నాగరాజు, డాక్టర్ ఎండీ హజారుద్దీన్, డాక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం సతీష్ కుమార్, డాక్టర్ పి వెంకన్న, డాక్టర్ ఏ రాజు, డాక్టర్ కె తిరుపతి, డాక్టర్ నాలి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు

- న్యాయమైన డిమాండ్లు వెంటనే

పరిష్కరించాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా కేంద్రంలో జరుగుతున్న విద్యుత్ కార్మికుల సమ్మెకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ కాలంలో విద్యుత్ కార్మికులను సముచితంగా ఆదరించారని, వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆ హామీలను విస్మరించిందని ఆయన విమర్శించారు. పైగా, కార్మికులను విధుల్లో చేరకపోతే తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదని అన్నారు.ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించి, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణ, కొమరం ధనలక్ష్మి, కాకులమర్రి ప్రదీప్ రావు, బైక్ సాగా ర్, కోళ్ల వెంకన్న, చిట్టి మల్ల సమ్మయ్య, సిద్దం శెట్టిలక్ష్మణరావు, తాడేపల్లి రఘు, యలవర్తి శ్రీనివాస్ రావు, బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు

సర్పంచ్ కాకులమర్రి శ్రీలత

ఏటూరునాగారం, ఏప్రిల్ 15:( ప్రజా ప్రతిభ )



ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ సంస్థలను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు.మొదట అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రాల నిర్వహణ, హాజరు రికార్డులను పరిశీలించారు. పిల్లల హాజరు, ఆహార నాణ్యతపై సిబ్బందిని ప్రశ్నిస్తూ అవసరమైన సూచనలు చేశారు.తదుపరి 6వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. తరగతి గదుల పరిశుభ్రత, బోధన విధానాలపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు.అలాగే రామాలయం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆమె, వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుధ్య పరిస్థితులపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా మరియు వైద్య సంస్థలు సమర్థంగా పనిచేసినప్పుడే ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం సహించబోదని, ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### తూప్రాన్‌లో మనవహారం...

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజల సహకారంతోనే ప్రమాదాల నివారణ సాధ్యం.

ఐజి చంద్ర శేఖర్ రెడ్డి ఐపీఎస్.





మెదక్ జిల్లా బ్యూరో చిప్ ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం "మనవహారం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో పోలీసుల అనుబంధాన్ని బలోపేతం చేయడం, సమాజంలో భద్రతా భావాన్ని పెంపొందించడం, ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి మల్టీ జోన్-1 ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్టీ జోన్-1 ఐజి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మనవహారం వంటి కార్యక్రమాలు ప్రజలు, పోలీసుల మధ్య విశ్వాసాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశ్యం రోడ్డు ప్రమాదలను నివారించి ఎంతో విలువైన ప్రాణాలను కాపాడడం అని తెలిపారు.వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదం అవుతుందని గుర్తుచేశారు.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ --- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీసులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలపై వివరాలు తెలియజేసి, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు కూడా ఆసక్తిగా పాల్గొని, భద్రతా సూచనలు తెలుసుకున్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా అధికారులు "అప్రమత్తతే ప్రాణ రక్షణ" అనే నినాదాన్ని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐలు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, తూప్రాన్ ఎసై గంగా రాజు అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 15(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 21 మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్నఎండలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఅర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాయినిగూడెం కేంద్రంగా

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## - రైతుల మహాధర్నా

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ )

ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన రాయినిగూడెంలో మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో రైతులు మహాధర్నా నిర్వహించారు. రాయినిగూడెం రైతు వేదిక వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్, మంకిడి కృష్ణ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో వరితోపాటు మొక్కజొన్న పంట కూడా విస్తృతంగా పండుతున్నప్పటికీ, గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తమ పంటను తక్కువ ధరలకు మధ్యవర్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాయినిగూడెం కేంద్రంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తేనే తమకు న్యాయం జరుగుతుందని, లేకపోతే తమ ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ మహాధర్నాలో ఆగబోయిన పోతయ్య, కల్తీ తిరుపతి, వట్టం సమ్మయ్య, దెబ్బగట్ల స్వామి, దబగట్ల రామస్వామి, గట్టి నరసయ్య, తవిటి సమ్మయ్య, గొంది రవికుమార్, సాంబయ్య, ఎల్లార్ నారాయణ, వజ్జ సాంబయ్య, ఆగబోయిన రవి, వజ్జ నర్సయ్య, చెరుకుల పుల్లయ్య తదితరులతో పాటు సుమారు 20 మంది రైతులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ఫలితాల్లో
# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

## - వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ )

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ నైపుణ్యతను కనబరచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులను వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ–స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శాలువాలు కప్పి సత్కరించి, వారి విజయాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ–స్వామి మాట్లాడుతూ, గ్రామానికి గర్వకారణమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, వారిని కూడా అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కూడా ప్రతిభను చాటుకుంటూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం ఆనందకరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిల్కూరి ఐలయ్య మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం ద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకువస్తారని అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, ఉప సర్పంచ్ అన్నెబోయిన రాజు కూడా విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, గ్రామంలో విద్యా ప్రాముఖ్యతను చాటిచెప్పినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామ పెద్దలు సూచించారు.అదేవిధంగా బీసీ సెల్ మండల అధ్యక్షులు బూస సాంబయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే జాకీర్, వార్డు సభ్యులు అన్నెబోయిన లావణ్య–శ్రావణ్, బొంతల రమేష్, జంగిలి పైడి, గడ్డమీది ప్రమోద్ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కోడారు చేరాలు, చీకుర్తి రమేష్ సహా పలువురు గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అధిక ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలి.
## వృద్ధులు, చిన్నపిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):



జిల్లాలో అధిక ఉష్ణోగ్రత నమోదు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవసరమైతే తప్ప ఎండలో బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదని అన్నారు.అధిక ఉష్ణోగ్రతలో ,ప్రయాణాలు చేసినప్పుడు, పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లినప్పుడు అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల గుండె కొట్టుకోవడం, పల్స్ పెరగడం, ఊపిరితిత్తులు వేగంగా హెచ్చుతగ్గులతో కొట్టుకోవడం, లవణాలు, ఆక్సిజన్ మెదడుకు అందక పోవడం మూలంగా, మెదడు నరాలపై ప్రభావాన్ని చూపి, పిట్స్ , మూర్ఛ రావడం స్పృహ కోల్పోవడం, కోమాల్లోకి వెళ్లడం, అధిక జరం ,తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం ఒళ్ళు నొప్పులు రావడం లాంటివి సంభవించే అవకాశం ఉంటుందని,ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో తప్పనిసరిగా గొడుగు, కొంగువాలు, టోపీ లేదా రుమాలు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూసుకోవాలని,త్రాగునీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్ళు వంటివి కూడా సేవించాలని అన్నారు. పలచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు మరియు చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర ఒక గ్లాసు నీటిలో కలుపుకొని ఇంట్లోనే తయారు చేయబడిన ఓ.ఆర్.ఎస్. ద్రావణం త్రాగించినట్లయితే వడదెబ్బ నుండి త్వరగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశంలో ఉంచేలా చూడాలని, శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది కనుక సాధారణ ఉష్ణోగ్రత వచ్చే వరకు తడి గుడ్డతో తుడుస్తూ ఉండాలని, వడదెబ్బకు గురి అయిన వారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే, శరీరంలో అధిక ఉష్ణోగ్రత నమోదై చెమట పట్టకపోవడం వాంతులు స్పృహ కోల్పోవడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్న వారు, వడ గాలులకు గురి కాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వడదెబ్బ జాగ్రత్తలపై టామ్ టామ్, మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రచారం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కూడలిలో వడదెబ్బ తగలకుండా ఉండే జాగ్రత్తలను వివరించినట్లు వంటి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఆశా వర్కర్లు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమన్వయంతో తగిన పరిమాణంలో ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకునే విధంగా చూసుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ సరిహద్దులో, ఎవెన్యూ ప్లాంటేషన్ మరియు రోడ్ల వెంబడి నాటిన మొక్కలు రోజుకు రెండు సార్లు పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని, పశువులకు మరియు జంతువులకు ఎండ, వేడి నుండి కాపాడుటకు తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. వీటికి నీరు త్రాగుటకు తగిన సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా స్థానిక ప్రజలకు అన్ని గ్రామపంచాయతీలలో మండల కార్యాలయాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.

# ఎంబిబిఎస్ విద్యార్థినీకి బిఆర్ఎస్ పార్టీ బారి ఆర్థికసహాయం

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన తల్లాడి శేషయ్య యశోద దపంతుల ప్రథమ కుమార్తె తల్లాడి నవ్యజ్నపిక కరీంనగర్ చెల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదివేందుకు ఆర్థిక స్తోమత లేక తల్లడిల్లుతున్నారు. మధ్యలోనే చదువు మానేసేందు కు సిద్ధం కాగా, ఆ తెలుసుకున్న వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమళ్ళ రామకృష్ణారెడ్డి, మాజీ నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో, జిల్లా నాయకులకు విషయాన్ని తెలియపరిచారు. వెంటనే స్పందించిన జిల్లా నాయకులు గూడవర్తి నరసింహమూర్తి, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఆ పేద గిరిజన విద్యార్థినికి 1,50,000 ఆర్థిక సహాయం చేసేందుకు పార్టీ ముందుకు వచ్చింది. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. గిరిజన కుటుంబానికి చెందిన విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందించడంతో, విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. చదువు మధ్యలోనే ఆపివేయకుండా సకాలంలో సహాయం చేసినందుకు విద్యార్థిని తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, పాయం జానకి రమణ, ముదుంబ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ )

చదువు ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహంలోని గదులను, వంట శాలను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో వసతి గృహ నిర్వహణ, అధికారుల తీరును, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని , మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించిన ఆయన, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంటగదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణ పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. పట్టుదలతో చదివితేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడమే కాకుండా, మరో పదిమందికి సహాయం చేయగలిగే సామర్థ్యం వస్తుందని తెలిపారు.పాఠశాల ఆవరణలో క్రీడా వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒకరికొకరు తోడుగా ఉంటూ, చక్కగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## గిరిజన ఆశ్రమ పాఠశాల
# బాలికలకు హెచ్ పి వి టీకాలు..



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండలంలోని సెక్టార్ వన్ రంగరాజపురం పరిధిలోగల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో బుధవారం హెచ్ పి వి టీకాలు వేశారు. సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శివాజీ పర్యవేక్షణ లో హెచ్ పి వి వ్యాక్సిన్ ను అర్హులైన విద్యార్థినులకు వేశారు. చిరుతపల్లి వన్ లో 13 మంది విద్యార్థులకు, మరియు వెంకటాపురం విద్యార్థులు ఐదుగురు కి మొత్తం 18 మంది బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో, టీకా కార్యక్రమం నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య బృందం గ్రామాలలో ఇంటింటి కి తిరుగుతూ బాలికల తల్లిదండ్రులకు హెచ్ పి వి టీకా ప్రాముఖ్యత, విశిష్టత,చే కూర్చే ప్రయోజనాలను వివరించారు. బాలికలు హెచ్ పి వి టీకా వేసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ను దరి చేరదని,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, విద్యార్థి తల్లిదండ్రులకు 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకుహెచ్ పి వి టీకా, బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచమని. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివాజీ, విద్యార్థి ని తల్లిదండ్రులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిహెచ్సి డాక్టర్ శివాజీ, మరికాల ఎంఎల్ హెచ్పి జ్యోతి, నర్సింగ్ ఆఫీసర్ వరలక్ష్మి, ఫార్మా ఆఫీసర్. మీనా రాణి., ఆశ్రమ పాఠశాల వార్డెన్ విపివి రమణ రావు,హెచ్ ఇ ఓ కుప్పిలి కోటి రెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంరోజా రాణి., భారతమ్మ. సుశీల,.వినోద,. ఆశా కార్యకర్తలుసిహెచ్సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు బ్రహ్మోత్సవాలకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు ఆదేశం



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ )



ఏప్రిల్ 27 నుంచి మే 5 వరకు 9 రోజుల పాటు జరగనున్న మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మంగపేట మండలం మల్లూరు ఆలయ పరిసరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉత్సవాల జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశమున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి దర్శనం సులభతరం చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా క్యూ లైన్లలో తాగునీటి సదుపాయం కల్పించాలని, ఆలయ పరిసరాలు, స్నాన ఘాట్ల వద్ద పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు.భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని తెలిపారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రసాదం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్నదాన కార్యక్రమాల్లో క్రమశిక్షణ పాటించాలని ఆలయ కమిటీకి సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచి, ఆలయ వీధుల్లో దీపాల అలంకరణ మెరుగుపరచాలని, అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డిఎంహెచ్ఓ గోపాలరావు, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి శ్రీ చైతన్య స్కూల్‌లో
# "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై విద్యార్థులకు పరీక్ష

శంకర్‌పల్లి: ఏప్రిల్ 15: ప్రజా ప్రతిభ/సురేష్



ప్రజల ప్రాణ భద్రతను కాపాడే లక్ష్యంతో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ లో "అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, రక్షణాత్మక డ్రైవింగ్ పాటించాలని తెలిపారు. ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయడం ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ నిషేధమని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

## టి పి సి సి కార్యదర్శి తూముల భుజంగరావు



**పెన్ పహాడ్, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

ప్రజా పాలనలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని టీపీసీసీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు కేశగాని సైదులు ఇంటి స్లాబ్ నిర్మాణం బుధవారం చేపట్టగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన గ్రామ సర్పంచ్ వగ్గు రవి తో కలిసి స్లాబ్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు వెంటనే అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పేదవాడి ఇంటి కల నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెబోయిన జానయ్య, ఒగ్గు సైదులు, వార్డ్ మెంబర్ నిమ్మల బోయిన సౌజన్య మల్లేష్, మండల కాంగ్రెస్ నాయకులు చనగాని రాంబాబు, ఎస్ కే సైదులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ



**గుర్రంపోడు ఏప్రిల్ 15: ప్రజా ప్రతిభ**

గుర్రంపోడు మండలంలోని చేపూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం డీసీఎంఎస్ సెంటర్ను గ్రామ సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారుల ద్వారా మోసపోకుండా ఈ డి సి ఎం సి సెంటర్ ద్వారా రైతులు ధాన్యాన్ని విక్రయించి లాభాలను పొందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వము ఎక్కడ అవకతవకలు జరగకుండా వ్యవహరిస్తుందని. దీని ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏరుకొండ నరసింహ, వార్డు మెంబర్లు, బుర్రి మహేష్,సీత చినబాబు, జనపాటి వెంకన్న మహేష్,నీలకంఠం, సత్యనారాయణ, నడ్డి శంకరయ్య, కొమ్ము మహేష్, సెంటర్ నిర్వాహకులు పల్లెబోయిన నాగయ్య, కిలారి రామలింగయ్య కాంగ్రెస్ నాయకులు వలిశెట్టి వెంకటేశ్వర్లు కొమ్ము, రామలింగయ్య, శేఖర్, నడ్డి సైదులు, శేఖర్ గౌడ్ మహేందర్, రైతులు నల్లపు వెంకటేష్,లచ్చయ్య,ముప్పెల్లి ఎల్లయ్య,శంకర్, చిన్నయ్య, నడి పరమేష్, రామలింగం హరినారాయణ, జానపాటి పరమేష్, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమము

**మాడుగులపల్లి ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**



దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలం ఆగమొత్కూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, సర్పంచ్ అండెమ్ రేణుకా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీల ఆహారము ,బాలింతల ఆహారము, ఏడు నెలల నుండి రెండు సంవత్సరాలని లోపు పిల్లల ఆహారం గురించి తల్లులకు తెలియపరిచారు. పోషక విలువలు గల మిల్లెట్స్ పప్పులు, బెల్లం ,మునగకాయలు మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు ఎక్కువగా తల్లులు పిల్లలు తీసుకోవాలని తల్లులకు తెలియజేశారు.అంతరం ప్రతిజ్ఞ,అన్నప్రసన్న, కిశోర బాలికలకు బాల్య వివాహాల గురించి వ్యాసరచన పోటీ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జై నాగమణి,సర్పంచ్ ఆ. రేణుకా , హై స్కూల్ టీచర్స్ నాగేష్, ఆనంద్ , ఏఎన్ఎం వనజాత , నర్సయ్య , ఉష ,అంగన్వాడీ టీచర్స్ షా కీరా బాను ,పద్మ, ఆయాలు , సోమమ్మ, స్వప్న తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

## ప్రజల దాహార్తి తీర్చే సేవా కార్యక్రమం

## ప్రారంభించిన సీఐ మీర్ ముదస్సర్ అలీ

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ/సురేష్**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు పోలీస్ స్టేషన్ పక్కన రామంతపూర్ వార్డులో గల సాన్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని బుధవారం శంకర్‌పల్లి సీఐ మీర్ ముదస్సర్ అలీ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మీర్ ముదస్సర్ అలీ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వేసవి కాలంలో రోడ్లపై ప్రయాణించే వారు, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు వచ్చే ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మంజుల మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా ప్రజలకు తక్షణ సహాయం అందుతుందని తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సాన్స్ స్కిన్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, సమాజ సేవలో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ సాయి సింధు మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయని, పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం శంకర్‌పల్లికి వచ్చే ప్రజలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. అలాంటి వారికి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజల సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పాషా, తేజ తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పేటలో శోభయాత్ర

## - పాల్గొన్న టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో సేవలు చేశాడని, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. భారత రాజ్యాంగం గొప్పదని యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని రాజ్యాంగ విలువలను ఆచరణాలు పెట్టాలని, సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ శోభయాత్ర హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని గొల్ల కేరి, శాస్త్రి రోడ్డు, బస్టాండు, సుభాష్ రోడ్డు గాంధీ చౌక్ మీదుగా శోభయాత్ర లో యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శోభయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరుణ్, మనీ, లాజర్, నితిన్, దిలీప్, నరేష్, శశి, సాయి, వినోద్, అర్జున్, మోహిస్, జీవన్, నరసింహ, సుధాకర్, సిద్దు, జమీర్, ఉస్మాన్, సాజన్, కదిరి తదితరులు పాల్గొన్నారు.

# వర్కట్ పల్లిగ్రామంలో శ్రీ దాస వీర ఆంజనేయ స్వామి

## చైత్ర శుద్ధ బహుళ త్రయోదశి పూర్వభద్ర నక్షత్రంపూజ నిర్వహించడం జరిగింది

**వలిగొండ ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కట్ పల్లిగ్రామంలో శ్రీశ్రీ దాస వీర ఆంజనేయ స్వామి పరాభవ సంవత్సరం చైత్ర శుద్ధ బహుళ త్రయోదశి పూర్వభద్ర నక్షత్రం బుధవారం నాడుస్వామివారికిపంచామృతలతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది. యాదగిరిగుట్ట రిటైర్డ్ ఉప ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సోలిపురం రమణమ్మ జనార్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్త బాణాల సుదర్శన్ రెడ్డి,వార్డు సభ్యులు గంధ మల్ల శ్రీనివాస్,గుండు స్వామి,మీసాల భాగ్యలక్ష్మి,కాలనీవాసులు కంది బాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బలరాం రెడ్డి,కంది నర్సిరెడ్డి,దా రెడ్డి రఘునాథరెడ్డి,దొంతూజ్ యాదగిరిచారి,చేకూరి స్వామి,బద్దం రాణమ్మ,కంది వసంత,దొంతూజు ఉపేంద్ర,కేసాని అనురాధ,గుల్లం లక్ష్మమ్మ,మెట్టు లక్ష్మమ్మ,చేగురు శకుంతల,పార్టీ కమలమ్మ,బద్దం చంద్రయ్య తదితరు పాల్గొనడం జరిగింది

# నడిగూడెం నియోజకవర్గం కోసం ఐక్యంగా పోరాడుదాం

## బెల్లంకొండ నవీన్ పిలుపు

**నడిగూడెం, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**






నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా నడిగూడెం ప్రాంతాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించనున్నట్లు బెల్లంకొండ నవీన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కును సాధించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జర్నలిస్టులు, యువజనులు, మేధావులు మరియు నడిగూడెం ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.మన ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నియోజకవర్గం అత్యవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని నడిగూడెం నియోజకవర్గ సాధనకు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన మహిళా రిజర్వేషన్లు లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలో 33% శాతు రిజర్వేషన్స్ కల్పించే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ చట్టసభలలో లేకపోవడం వలన బీసీలు జనాభాకు తగ్గట్లుగా చట్టసభలలో లేకుండా పోతున్నారు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లులో అయినా బీసీలకు సబ్. కోటా కల్పిస్తే ఎంతోమంది బీసీలు చట్టసభలలో అడుగుపెట్టే అవకాశం ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సానుకూలంగా ఆలోచన చేసి 33% శాతం మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు దేశంలో రాష్ట్రాలలో ప్రతి నియోజకవర్గాలలో బీసీ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇప్పటికీ దక్కకపోవడం బాధాకరం జనాభాలో సగభాగం లేనివారు దేశ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలను శాసిస్తూ బలహీన వర్గం వాళ్ళని ఉక్కుపాదంతో తొక్కుతున్న సందర్భం .రాష్ట్రాలలో ఏక్కడ చూసిన అగ్రవర్ణాలు బీసీలపై అనేక దాడులు చేస్తున్న కూడా రాజకీయ నాయకుల అండదండలతో నేటికీ ఆ అగ్రవర్ణాలకు పూర్తిస్థాయిలో శిక్షపడ్డ సందర్భాలు చాలా తక్కువ. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పూర్తిస్థాయిలో గడిచిపోయినప్పటికీ కూడా బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వాలు నేటికీ వెనుకబడే ఉన్నాయి బీసీలను ఓటు పరంగా వాడుకుంటున్నారు తప్ప రాజ్యాంగం ప్రకారం దక్కవలసినటువంటి ఏ.హక్కును కూడా బీసీలకు దక్కకుండా అగ్రవర్ణ ప్రభుత్వాలు అడ్డుపడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారు బీసీలు ఎన్ని రోజులైనా మీకు బానిసలు గానే బతకాల మాకు రాజ్యాంగం ప్రకారం దక్కే హక్కులు మాకు కల్పించరా . ఇది ఎక్కడి న్యాయం సమాజంలో ప్రతి ఒక్కరికి సరైన గౌరవం ఇవ్వలేని ప్రభుత్వాలు ఉంటే ఏంటి, లేకుంటే ఏంటి పేదవాడికి న్యాయం చేయలేని ప్రభుత్వం అగ్రవర్ణ పెత్తందారులు చేతిలో బందీగా మారింది అగ్రవర్ణాలకు ఒక న్యాయం బీసీలకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు ఈరోజు దేశ జనాభాలో కానీ రాష్ట్ర జనాభాలో గాని అత్యధికంగా ఉన్నది బీసీలు కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీలకు దక్కవలసినటువంటి రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలి లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి గంగాధర్, బీసీ యువజన సంఘం పట్టణ. కన్వీనర్ ఉపేందర్, బి సుభజన సంఘం పట్టణ నాయకులు రమేష్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ - దశదిన కర్మకు అండగా గ్రామ సర్పంచ్

**పెన్ పహాడ్, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన గొబ్బి కాంతయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ బుధవారం పరామర్శించి దశదిన కర్మల నిమిత్తం కుటుంబానికి క్వింటా (100 కిలోలు) బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ ఎంపిటిసి గుర్రం అమృతా రెడ్డి, ఉప సర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల వెంకటరెడ్డి, పరెడ్డి లింగారెడ్డి, వెన్న సైదిరెడ్డి, వార్డు సభ్యులు గొట్టిపర్తి గోపయ్య, చింత రాంబాబు, వరికల్లు ప్రవీణ్, శాసం రామకృష్ణ, పోతురాజు నరేందర్, గొబ్బి సురేష్, కొండమీది వేణు కాంతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కష్టకాలంలో మృతుని కుటుంబానికి అండగా నిలబడటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# డిలిమిటేషన్‌తో దక్షిణానికి తీవ్ర నష్టం

**. గ్రామ గ్రామాన ఉద్యమం చేపట్టాలి**

**.జనగణనలో కుల గణన చేపట్టాలి**

**.నల్లగొండలో పర్యటించిన మాజీ ఎంపీ విహెచ్ కామెంట్స్**

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ



ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గం దక్షిణ భారత దేశానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన స్థానిక యాదవ్ సంఘం భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్లో కనీసం ప్రతిపక్షాల సంప్రదింపులు లేకుండానే తన ఇష్టానుసారంగా చేపడుతుందన్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ పందా ద్వారా ఉత్తర భారత దేశంలో ఎక్కువ పార్లమెంటు సీట్లు పెరుగుతున్నాయని, దేశంలో తక్కువ సీట్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర భారతదేశంలో పెరుగుతున్న సీట్ల వల్ల అధికారంలోకి రావడం సులభం అవుతుంది అనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణనలో కులగన తప్పనిసరిగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనన చేస్తేనే దేశంలో తమ జనాభా తెలుస్తుందని తద్వారా బడ్జెట్లో వాటా, రాజకీయ అధికారంలో తమ భాగస్వామ్యం పెరుగుతుందన్నారు ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు బీసీలకు ప్రత్యేక కోట నిర్వహించాలని డిమాండ్ చేశారు. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలని డిమాండ్ చేస్తున్న ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన మోడీ స్పందించకపోవడం ఆసియాస్పదమన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపట్టమన్నారు. ఇండియాను హిందూ దేశంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. అయితే మన దేశం ఎప్పుడైనా సెక్యులర్ దేశంగానే ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.బలహీన వర్గాలకు ప్రజలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన హెచ్చరించారు. జనగణనతో పాటే కులగరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న ఢిల్లీలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని అనగారిన వర్గాల నాయకులకు కార్యకర్తలకు విహెచ్ పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షులు పూన్న కైలాస నేత అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ , ఎస్సీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్రంపోడు కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పోకల అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు వేముల గోపీనాథ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, గుడిపాటి లక్ష్మీనరసయ్య, ముంతాజ్ అలీ, అన్నెబోయిన సుధాకర్,, నోముల జనార్ధన్, రవీందర్ రెడ్డి, ధనుంజయ, సైదులు,, మేకల సాగర్ రెడ్డి, జిల్లా వెంకటేశం, జస్వంత్, చిలుకరాజు సతీష్, జేరిపోతుల రమేష్ గౌడ్ వెంకట నరసయ్య, కర్నాటి యాదగిరి, గాజుల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రవణ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, కట్టెల శివ, జనార్దన్ గౌడ్, కార్తీక్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం ప్రాణదానంతో సమానం

**- ఏజెన్సీలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి.**

**- అమ్మ జన్మనిస్తే రక్తదనం పునర్జన్మని ప్రసాదిస్తుంది. --**

**భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి.**

**- రక్త కొరత లేని సమాజమే లక్ష్యం:**

**వెంకటాపురం వాస్తవ్యులు ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి.**









వెంకటాపురంనూగూరు , ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ

భద్రాచలంఏజెన్సీ ప్రాంతంలోని గర్భిణీలు, తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదాతలు ముందుకు రావడం శుభపరిణామమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ములుగు జిల్లా వెంకటాపురం వాస్తవ్యులైన చైర్మన్ కొప్పుల మురళి జన్మదినాన్ని పురస్కరించుకుని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ వెంకటాపురం వాస్తవ్యులు మురళి వెంకటాపురంలో మీడియాకు జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ప్రెస్ నోట్ ను విడుదల చేశారు.--?మానవత్వానికి నిలువుటద్దం 'కొప్పుల మురళి'ఈ సందర్భంగా ఆర్ఎంఓ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరక్క ఇబ్బంది పడే గర్భిణీలకు, తలసేమియా సికిల్ సెల్ అనీమియా చిన్నారుల కు ,ప్రమాద బాధితులకు కొప్పుల మురళి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని కొనియాడారు. రక్తం అవసరం అనగానే ఏజెన్సీ ప్రాంతంలో గుర్తొచ్చే మొట్ట మొదటి పేరు కొప్పుల మురళి అని అన్నారు ."ఏ సమయంలో ఫోన్ చేసినా వెంటనే స్పందించి రక్తాన్ని సమకూర్చడంలో మురళి చూపే చొరవ వేల మందికి పునర్జన్మ ప్రసాదించింది. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివి" అని కొనియాడారు. ఈ శిబిరంలో సుమారు 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు.--?రక్త కొరత లేని సమాజమే లక్ష్యం: బిబి కొప్పుల మురళిట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళిబి. ఆయనబిబి మాట్లాడుతూ.. ఆడంబరాలకు పోకుండా ప్రతి ఏటా తన పుట్టినరోజున రక్తదాన శిబిరం నిర్వహించడం ద్వారా పొందే సంతృప్తి వేరని అన్నారు. ఏజెన్సీలో తలసేమియా చిన్నారులు రక్తం కోసం పడుతున్న ఇబ్బందులను చూసి చలించి, ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి 'రక్త కొరత లేని సమాజం' నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎడ్విన్ కిషోర్, సాయి కుమార్, బాలరాజు, సారయ్య, బాబాజీ, చైతన్య, హరికృష్ణ, నవీన్ మరియు బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు చందు, శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు కిరాణం.. అమ్మేది మద్యం

**రైటర్ బస్తీలో విస్తరిస్తున్న బెల్టు షాపులు**

**నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగులు**

**రహదారి పక్కనే మద్యం సేవింపు**

**ఇబ్బందులు పడుతున్న మహిళలు**

**నేడు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో మద్యం బెల్ట్ షాపులు దశలవారీగా విస్తరిస్తున్న పరిస్థితి నెలకొంది. బస్తీలో మద్యం అందుబాటులో ఉండడం మూలంగా కొందరు యువకులు మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా కొందరు మద్యం మత్తులో యువకులు ఇతరులపై దాడులు చేసిన సంఘటనలు అనేకంగా ఉన్నాయని స్థానికులు బహిరంగంగా చెప్పడం గమనార్హం. ఇలాంటి వారిని గుర్తించి బస్తీ బహిష్కరణ చేయడంతో పాటు ఊరేగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా బస్తీలో ఒక కిరాణా షాపు ప్రారంభించగా దాని ముసుగులో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు కొంతమంది విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. ఇదే షాప్ ముందు సిట్టింగ్ సైతం ఏర్పాటు చేయడం వల్ల ఈ దారి గుండా మహిళలు పోవాలంటే భయాందోళన చెందుతున్నారు. బెల్ట్ షాపుల ఏర్పాటుతో ఇబ్బందులు కలిగిస్తున్న నిర్వాకులపై ఎక్సైజ్ అండ్ పోలీస్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం బెల్ట్ షాప్ పై గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులకు భక్తి ప్రజలు ఫిర్యాదు చేసున్నట్లు సమాచారం.




# వాజేడులో హిందూ ధర్మ సమ్మేళన సభకు భారీ స్పందన

**కాషాయ కండువాలతో తరలివచ్చిన జనం..**

**ఆర్ఎస్ఎస్ నేత కాచం రమేష్ ప్రసంగానికి విశేష ఆదరణ..**

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ..



ములుగు జిల్లా వాజేడు మండల హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళన సభ భారీ జనసందోహంతో విజయవంతంగా ముగిసింది.సాయంత్రం 6.30 నిముషాలకు గంటలకు ప్రారంభమైన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి హిందూ బంధువులు కుటుంబ సమేతంగా, కాషాయ కండువాలు ధరించి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ప్రాంగణమంతా ఎరుపు, నీలం కుర్చీలతో నిండిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్, సౌండ్ సిస్టంతో సభా ప్రాంగణం కోలాహలంగా మారింది.శ్రీశ్రీశ్రీ విశ్వ బ్రహ్మ శ్రీ పూజ్య వీరధర్మజ స్వామీజీ ఆశీ:ప్రసంగం అందించగా, ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ ప్రాంత కార్యవాహ శ్రీ కాచం రమేష్ హిందూ ధర్మం, సంస్కృతి, ఐక్యత ఆవశ్యకతపై ప్రసంగించారు.హిందువుగా జీవించు.. హిందువునని గర్వించు.. గడప లోపలే కులం.. గడప దాటితే హిందువులం" అనే నినాదంతో సాగిన ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది.సభలో సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన వారందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.హిందూ సమాజంలో చైతన్యం నింపేందుకు,దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో ఈ సభను నిర్వహించినట్లు హిందూ ధర్మ సమ్మేళన సమితి, వాజేడు మండలం నిర్వాహకులు తెలిపారు.సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# చేతన మీసేవ ఆధ్వర్యంలో ఘనంగా జడ్జి మండా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



భద్రాచలం, ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ):

భద్రాచలం పట్టణంలోని కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలో కూకట్‌పల్లి జిల్లా కోర్టు జడ్జి మండా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు చేతన మీ సేవా నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాధ పిల్లల కోసం 25 కిలోల బియ్యం, అరటి పండ్లు అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం ఆశ్రమ నిర్వాహకులు , పిల్లలు మాట్లాడుతూ, జడ్జి మండా వెంకటేశ్వరరావు జన్మదినాన్ని తమ మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జడ్జికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనాధ పిల్లల మధ్య జన్మదినాన్ని జరుపుకోవడం ద్వారా సేవా మనోభావాన్ని చాటిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చేతన మీ సేవా నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళీ, ఫోటోగ్రాఫర్ అమ్మ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా..

**అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం**

**.వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువ.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి : స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.శ్రీకాంత్**

శంకర్ పల్లి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ/సురేష్ :

తెలంగాణ రాష్ట్ర ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం వట్టినాగులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై స్పష్టత కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వట్టినాగులపల్లి ఎన్.శ్రీకాంత్ తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, ట్రాన్స్‌ఫార్మర్లలో స్పార్కింగ్, గ్యాస్ సిలిండర్ లీకేజీలు, వంట గ్యాస్‌ను నిర్లక్ష్యంగా వాడటం, పొలాల్లో పొడి గడ్డి, చెత్తను తగలబెట్టడం వంటి కారణాలతో భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటి వద్ద, దుకాణాల్లో, వ్యవసాయ పొలాల్లో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ సూచించిన భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ప్రజలు భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా వ్యవహరించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, గ్యాస్ సిలిండర్‌ను సురక్షితంగా బయటకు తరలించడం, చిన్న మంటలైతే ఇసుక లేదా తడి గుడ్డలతో అదుపు చేయడం వంటి ప్రాథమిక చర్యలపై ప్రజలకు వివరించారు. అలాగే పిల్లలు అగ్గిపెట్టెలు, లైటర్లు, పెట్రోల్ వంటి ప్రమాదకర వస్తువులతో ఆడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకంగా సూచించారు.ఈ సందర్భంగా ఆపద సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కొనియాడారు. ప్రజల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ, ప్రమాదాలను ఎదుర్కొంటున్న ఫైర్ ఫైటర్స్ సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఫైటర్స్ రాజు, రవి పాల్గొని అగ్ని ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద సమయంలో చేయాల్సిన తక్షణ చర్యలు, ఫైర్ సర్వీసుల సహాయం పొందే విధానంపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. గ్రామ ప్రజలు భద్రతపై చైతన్యవంతులై సహకరించాలని వారు పిలుపునిచ్చారు.



ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
గురువారం
16 ఏప్రిల్ 2026

# ఫిర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీల నుండి బీ ఆర్ ఎస్ పార్టీలో బారి చేరికలు



మేడిపల్లి, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ ): శంకర్ చారి :





- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడె పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్, వెల్లంకి శశిధర్ రెడ్డి, దొంతిరి మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒంటెరు మాధవ రెడ్డి, సోమిరెడ్డి తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...**

దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోదని స్పష్టం చేశారు. అవసర మైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు.ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షరాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటి అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో దళిత రత్న అవార్డుల ప్రదానం..

రవీంద్రభారతిలో ఘనంగా కార్యక్రమం

.ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తారి అనంతయ్య అడ్వకేట్.. అవార్డు గ్రహీతలకు ప్రత్యేక సన్మానం

.మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డుల అందజేత.. సేవలకు ప్రభుత్వ గుర్తింపు

.దళితులు, సంచార జాతుల సేవకులకు ఘన సత్కారం.. శాలువాలు, పూలమాలలతో సన్మానం

.కిన్నెర యాదగిరి, చిత్తారి వెంకటయ్య, డాక్టర్ విభూతి వెంకటేశ్వర్లు సహా పలువురికి దళిత రత్న పురస్కారాలు

.అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం.. సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగుతుందని నేతల సందేశం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ/సురేష్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో 135వ భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టగా, సమాజంలో సేవా కార్యక్రమాలతో ముందుకు వచ్చిన వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించి పురస్కరించారు. 14-04-2026 నాడు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, సంఘాల నాయకులు, మేధావులు, అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ ఉత్సవాలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి, సంచార జాతుల సంక్షేమం, అంటరాని కులాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమం మొత్తం అంబేద్కర్ జయంతి వేడుకల వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో గౌరవ శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రివర్యులు, సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ, ఎస్టీ) బాధ్యతలు నిర్వహిస్తూ, 135వ భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా పాల్గొన్నారు. కమిటీ కో-చైర్మన్స్‌గా శ్రీ రమేష్ బాబు, శ్రీ గల్లిబిల్లి ప్రభాకర్ గార్లు కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. దళిత జాతికి, అనగారికులాలకు, సంచార జాతులకు విశేషమైన సేవలు చేసిన వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ దళిత అవార్డులను ప్రదానం చేశారు. సేవా భావంతో సమాజంలో మార్పు కోసం పనిచేస్తున్న వారికి ఇది గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది. అవార్డుల ప్రదానం సందర్భంగా సభలో హర్షధ్వానాలు, అభినందనలు వెల్లువెత్తాయి. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే వారిని సత్కరించడం ఎంతో గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తూర్పాటి హనుమంతు గారి చేతుల మీదుగా పలువురు ప్రముఖులకు దళిత రత్న అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతల్లో శ్రీ కిన్నెర యాదగిరి (తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా), శ్రీ చిత్తారి వెంకటయ్య (నర్సాపూర్, మెదక్ జిల్లా), శ్రీ డాక్టర్ విభూతి వెంకటేశ్వర్లు (సీనియర్ అడ్వకేట్, హైకోర్టు హైదరాబాద్), శ్రీ చిత్తారి గురుపాదం (సామాజికవేత్త), శ్రీ ఉర రామకృష్ణ (టీఎస్ఆర్టీసీ జోనల్ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు) తదితరులు ఉన్నారు. వీరందరికీ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు. సమాజంలోని పేద వర్గాలకు సేవ చేసిన వారి కృషిని సభాముఖంగా ప్రశంసించారు. సేవా కార్యక్రమాలు చేసే వ్యక్తులకు ఇది మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అంతటా గౌరవ వాతావరణం నెలకొంది.దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజంలో ప్రత్యేకంగా దళిత పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో, వాడల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందినవారిగా గుర్తింపు పొందారు. విద్య, న్యాయం, సమానత్వం వంటి రంగాల్లో సేవలు చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం పట్ల సభలో హర్షం వ్యక్తమైంది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ అనంతయ్య అడ్వకేట్, బేడ బుడగ జంగాల జాతీయ నాయకులు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐడియాలజిస్ట్ గారు పాల్గొన్నారు. వీరు అవార్డు గ్రహీతలకు ప్రత్యేకంగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ ఆలోచనలే సమాజ మార్పుకు బలమని పేర్కొంటూ అవార్డు గ్రహీతల సేవలను కొనియాడారు. సమాజంలోని వివక్షను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు శుభోదయం తెలియజేస్తూ సభలో పలువురు ప్రసంగించారు. తన పరిపాలనా దక్షతతో, సామాజిక స్పృహతో దళితులు, అంటరాని కులాలు, సంచార జాతులు ఎదుర్కొంటున్న అసమానతలను రూపుమాపడానికి డా. బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో అమలయ్యేలా కృషి చేయాలని వక్తలు అన్నారు. సమానత్వం, సోదరత్వం, న్యాయం అనే మూల సిద్ధాంతాలతోనే దేశం ముందుకు సాగుతుందని వివరించారు. అంబేద్కర్ బాటలో నడవడమే నిజమైన నివాళి అని సభలో స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నమస్సుమాంజలి అర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా అవార్డు గ్రహీతలను అభినందిస్తూ చిత్తారి అనంతయ్య (గా×దీడీజీ అధ్యక్షులు, అడ్వకేట్) ప్రత్యేక సందేశాన్ని వెల్లడించారు. దళితులు, అనగారికులాలు, సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వం, సంఘాలు, ప్రజలు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దళిత రత్న అవార్డులు అందుకున్న వారి సేవలు మరింత మందికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు భవిష్యత్తులో మరింత ఘనంగా జరగాలని, సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రజలు కోరారు. చివరగా అవార్డు గ్రహీతలకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.



# ఎం.జి.ఐ.టిలో ఘనంగా 'వరల్డ్ క్వాంటం డే' వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ)

మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి) లో 'వరల్డ్ క్వాంటం దే'ను పురస్కరించుకొని ఘనంగా విద్యా కార్యక్రమం జరిగింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు, అయితే 14వ తదీన అంబేద్కర్ జయంతి సెలవు దినం కావడంతో విద్యాసంస్థ మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) కి చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ ఎస్. బాలకృష్ణన్ "క్వాంటం ఫినామినా ఇన్ బయోలాజికల్ సిస్టమ్స్" (జీవ వ్యవస్థలలో క్వాంటం దృగ్విషయాలు) అనే అంశంపై ఆన్‌లైన్ ద్వారా విశేష ప్రసంగం చేశారు. డాక్టర్ బాలకృష్ణన్ తన ప్రసంగంలో భౌతిక శాస్త్ర పరిణామ క్రమాన్ని, క్లాసికల్ ఫిజిక్స్ నుండి క్వాంటం మెకానిక్స్ మరియు క్వాంటం కంప్యూటింగ్ వరకు సాగిన ప్రయాణాన్ని వివరించారు. ముఖ్యంగా 'క్వాంటం బయాలజీ' గురించి చెబుతూ వలస పక్షులు భూమి యొక్క అయస్కాంత క్షేత్రాన్ని గుర్తించడానికి వాటి కళ్ళలోని క్వాంటం-సెన్సిటివ్ "కంపాస్"ను ఎలా ఉపయోగిస్తాయో వివరించారు. ఎంజైమాటిక్ ప్రతిచర్యలలో ప్రోటాన్లు/ఎలక్ట్రాన్ల 'క్వాంటం టన్నెలింగ్' ద్వారా రసాయన మార్పులు ఎంత వేగంగా జరుగుతాయో తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.....ప్రస్తుత కాలంలో ప్రతి రంగంలోనూ క్వాంటం మెకానిక్స్ మరియు క్వాంటం కంప్యూటింగ్ ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డి భవిష్యత్తు అంతా క్వాంటం కంప్యూటింగ్‌దేనని, విద్యార్థులు ఈ దిశగా ప్రాజెక్టులు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆర్ అండ్ డి అడిషనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.కె. సింగ్ క్వాంటం ఫిజిక్స్ ఆవిర్భావం మరియు ఆధునిక సాంకేతికతలో దాని ప్రాముఖ్యతను వివరించారు.ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ విభాగం హెడ్ డాక్టర్ ఎం. రవి చందర్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఐటి మరియు సిబిఐటి కళాశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. వేణుగోపాల్ రావు కృతజ్ఞత వందనంతో కార్యక్రమం ముగిసింది.



# కమ్మెట గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్దు.. కలెక్టర్‌కు వినతి పత్రం

.ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసిన కమ్మెట గ్రామస్తులు.. 200 మందితో భారీగా తరలివేత

.మున్సిపాలిటీకి సంబంధం లేని గ్రామంలో చెత్త డంపింగ్ అన్యాయం.. గ్రామస్తుల ఆగ్రహం

.జీవో 111 పరిధిలో డంపింగ్ యార్డ్ అంటే ప్రమాదమే.. కాలుష్య భయంతో ఆందోళన

.మురుగు నీరు గండిపేట చెరువులోకి చేరే ప్రమాదం.. ప్రజారోగ్యంపై ముప్పు

.ప్రధాన రోడ్డుపక్కనే డంపింగ్ యార్డ్.. పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం దెబ్బతింటుందన్న గ్రామస్తులు

.డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే నిరాహార దీక్ష.. పోరాటానికి సిద్ధమైన కమ్మెట ప్రజలు

.సర్పంచ్ ముండ్రిక పద్మమ్మ కృష్ణ గౌడ్‌ఆధ్వర్యంలో ఐక్యత.. అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తుల పాల్గొనడం

శంకర్ పల్లి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ/సురేష్

కమ్మెట గ్రామ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు జారీ అయిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తమ గ్రామంలో వేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కమ్మెట గ్రామానికి మున్సిపాలిటీతో ఎలాంటి సంబంధం లేదని, అయినా ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్‌కు కేటాయించడం సరికాదన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. చెత్త నుంచి వచ్చే దుర్వాసన, కాలుష్యం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడతారని అన్నారు. గ్రామంలో పచ్చదనం, వ్యవసాయం ఆధారంగా జీవనం సాగుతుందని, కాలుష్యం వల్ల జీవనాధారాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. వెంటనే ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కమ్మెట గ్రామస్తులు పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. సుమారు 200 మంది గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు కలిసి రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసిన గ్రామస్తులు తమ సమస్యను నేరుగా వివరించారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే జీవన విధానం మొత్తం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా తీసుకున్న నిర్ణయం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల ఆ అభివృద్ధి పనులు పూర్తిగా నాశనం అవుతాయని అన్నారు. గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.కమ్మెట గ్రామం జీవో 111 పరిధిలో ఉన్న సున్నితమైన ప్రాంతమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం పర్యావరణానికి తీవ్ర హానికరమని తెలిపారు. చెత్త నుంచి వచ్చే దుర్వాసనతో పాటు గాలి, నీరు కలుషితం అవుతాయని హెచ్చరించారు. గ్రామ ప్రజలు వ్యవసాయం, పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, కాలుష్యం వల్ల వారి జీవనాధారాలు దెబ్బతింటాయని చెప్పారు. చెత్త నుండి వచ్చే మురుగు నీరు మూసి కాలువలో ప్రవహించి గండిపేట చెరువులోకి చేరే ప్రమాదం ఉందన్నారు. దీంతో చెరువు నీరు కలుషితం అయి ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. గ్రామంలో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కారణాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలం ప్రధాన రోడ్డుకు పక్కనే ఉండడం మరింత ప్రమాదకరమని గ్రామస్తులు తెలిపారు. రోడ్డుపక్కనే చెత్త డంపింగ్ చేస్తే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. చెత్త వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడతాయని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడతారని అన్నారు. అంతేకాకుండా అక్కడే పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, చెట్టు డాం వంటి ప్రజాప్రయోజన పనులు ఉన్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం చేపట్టిన ఈ పనులు డంపింగ్ యార్డ్ వల్ల పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పల్లె అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, కానీ చెత్తతో గ్రామాన్ని కలుషితం చేయడం అన్యాయమని అన్నారు. గ్రామాన్ని చెత్త కుప్పగా మార్చే ప్రయత్నాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు.మున్సిపాలిటీ పరిధిలో ఉత్పత్తి అయ్యే చెత్తను మున్సిపాలిటీ పరిధిలోనే డంపింగ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీకి సంబంధం లేని కమ్మెట గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్‌కు కేటాయించడం అన్యాయమని వారు చేవెళ్ల ఎమ్మెల్యే గాలే యాదయ్య గారికి చేవెళ్ల ఆర్డిఓ గారికి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఇతర గ్రామాలను వదిలి తమ గ్రామాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం వెనుక కారణాలను వెల్లడించాలని కోరారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజల హక్కులను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తతో గ్రామం కలుషితం అయితే గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడాల్సి వస్తుందని తెలిపారు. గ్రామంలో వ్యవసాయం, పశుపోషణపై ఆధారపడే కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, కాలుష్యం వల్ల జీవనోపాధి దెబ్బతింటుందని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు.తమ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే నిరాహార దీక్ష చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే పెద్ద ఎత్తున ధర్నాలు, రోడ్డుపై నిరసనలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో చెత్త డంపింగ్ జరిగితే దుర్వాసనతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడతారని అన్నారు. చెత్త నుంచి వచ్చే కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గ్రామాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉన్నామని చెప్పారు. అధికారులు స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.డంపింగ్ యార్డ్ సమస్యపై కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులకు కూడా వినతి పత్రాలు అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేయడంతో పాటు ఆర్డీవో, తాసిల్దార్‌కు కూడా సమస్యను వివరించారు. గ్రామ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఎదురయ్యే పరిణామాలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. చెత్త నుంచి వచ్చే మొరుగు నీరు మూసి కాలువలోకి చేరి గండిపేట చెరువును కలుషితం చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్య వల్ల గ్రామ ప్రజల తాగునీటి అవసరాలు దెబ్బతింటాయని తెలిపారు. ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని, పర్యావరణానికి నష్టం జరుగుతుందని వివరించారు. గ్రామాభివృద్ధి పనులు నిలిచిపోతాయని, పల్లె ప్రకృతి వనం వంటి కార్యక్రమాలు దెబ్బతింటాయని తెలిపారు. ఈ అంశంపై జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.కమ్మెట గ్రామ సర్పంచ్ ముండ్రిక ముండ్రిక పద్మమ్మ, కృష్ణ గౌడ్.ఉప సర్పంచ్ విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పెంటయ్య, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ జంగయ్యతో పాటు గ్రామస్తులు బుడ్డా అంతయ్య, సురేందర్ గౌడ్, బండ పెంటయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. గ్రామ వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అన్ని పార్టీల నాయకులు కలిసి ఒకే వేదికపై నిలబడి గ్రామ హక్కుల కోసం పోరాడడం విశేషంగా మారింది. గ్రామాన్ని కాపాడుకోవాలంటే ఐక్యతే బలమని గ్రామస్తులు పేర్కొన్నారు. కమ్మెట గ్రామాన్ని చెత్త డంపింగ్ నుంచి రక్షించేందుకు చివరి వరకు పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.







ప్రజా ప్రతిభ
Sports | Business

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభం..**

**10 లక్షల కోట్లు పెరిగిన సంపద**

**అంతర్జాతీయ పరిణామాలతో మార్కెట్లలో జోష్**

**1,264 పాయింట్ల లాభంతో 78,111 వద్ద ముగిసిన సెన్సెక్స్**

**388 పాయింట్లు పెరిగి 24,231 వద్ద స్థిరపడిన నిఫ్టీ**

**మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కనిపించిన కొనుగోళ్ల ఉత్సాహం**

**బలపడిన రూపాయి, తగ్గుముఖం పట్టిన ముడిచమురు ధరలు**



**ముంబై:** అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షల కోట్ల మేర పెరిగింది.

ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది.

సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300–24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800–25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900–23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.36 వద్ద ట్రేడ్ అయింది. గత రెండు రోజులుగా ముడిచమురు ధరలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. బ్యారెల్ ధర 94–95 డాలర్ల శ్రేణికి దిగిరావడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తగ్గింది.

## చర్మ క్యాన్సర్ ముప్పును ముందే పసిగట్టనున్న ఏఐ...

**స్వీడన్ పరిశోధనలో వెల్లడి**

**ఏఐతో చర్మ క్యాన్సర్ స్క్రీనింగ్.. మరింత కచ్చితంగా, సమర్థంగా!**

**స్వీడన్‌లో 60 లక్షల మంది ఆరోగ్య డేటాను విశ్లేషించిన పరిశోధకులు**

**సాధారణ పద్ధతుల కన్నా ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలు ఇచ్చిందని వెల్లడి**

**హై-రిస్క్ గ్రూపులను గుర్తించడం ద్వారా వైద్య వనరులను సమర్థంగా వాడొచ్చన్న నిపుణులు**




**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ప్రాణాంతక చర్మ క్యాన్సర్‌లలో ఒకటైన మెలనోమా ముప్పును ముందుగానే గుర్తించవచ్చని స్వీడన్‌లో జరిగిన ఒక కొత్త అధ్యయనం తేల్చింది. ఆరోగ్య వ్యవస్థల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించడం ద్వారా ఈ ఘనత సాధించవచ్చని పరిశోధకులు బుధవారం వెల్లడించారు.

ఈ అధ్యయనం కోసం స్వీడన్‌లోని దాదాపు 60 లక్షల మంది వయోజన జనాభాకు సంబంధించిన ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. వారి వయసు, లింగం, గత ఆరోగ్య సమస్యలు, వాడుతున్న మందులు, సామాజిక, ఆర్థిక స్థితి వంటి వివరాలను ఏఐ ద్వారా విశ్లేషించారు. ఐదేళ్ల అధ్యయన కాలంలో వీరిలో 38,582 మంది (0.64 శాతం) మెలనోమా బారిన పడినట్టు గుర్తించారు.

కేవలం వయసు, లింగం ఆధారంగా మెలనోమాను అంచనా వేసే పద్ధతితో పోలిస్తే, ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలను ఇచ్చింది. సాధారణ పద్ధతిలో 64 శాతం కచ్చితత్వం ఉండగా, అధునాతన ఏఐ మోడల్ సుమారు 73 శాతం కేసుల్లో మెలనోమా వచ్చే వారిని, రాని వారిని వేరు చేయగలిగింది. అంతేకాకుండా, ఐదేళ్లలో మెలనోమా వచ్చే ప్రమాదం 33 శాతం వరకు ఉన్న హై-రిస్క్ గ్రూపులను కూడా ఈ ఏఐ మోడల్ గుర్తించడం విశేషం.

## టీసీఎస్‌లో మత మార్పిడి కలకలం..

**వెలుగులోకి విస్తుపోయే నిజాలు!**

**కుట్ర కోసం వాట్సాప్ గ్రూప్ నడిపినట్లు గుర్తించిన అధికారులు**




**న్యూఢిల్లీ:** ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ బ్రాంచ్‌లో మత మార్పిడి, లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. కొత్తగా చేరిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఓ ముఠా ఈ కార్యకలాపాలు సాగిస్తోందన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి హెచ్‌ఆర్ మేనేజర్‌తో సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఒక పక్కా ప్రణాళికతో ఈ కుట్రను నడిపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

పోలీసుల దర్యాప్తు ప్రకారం... నిందితులు శిక్షణా బృందంలో సభ్యులుగా ఉంటూ కొత్తగా చేరిన ఉద్యోగుల వివరాలు సేకరించేవారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని లక్ష్యంగా చేసుకునేవారు. శిక్షణా సమయంలో హిందూ దేవుళ్లు, దేవతలపై కించపరిచేలా వ్యాఖ్యలు చేసి, వారిని మానసికంగా కలవరపరిచేవారు. ఆ తర్వాత, నిందితుల్లో ఒకరైన హెచ్‌ఆర్ మేనేజర్ నిదా ఖాన్ బాధిత ఉద్యోగులను సంప్రదించి, సానుభూతి నటిస్తూ వారి నమ్మకాన్ని చూరగొనేవారు. క్రమంగా వారి జీవనశైలి, ఆహార్యం మార్చుకునేలా ప్రేరేపించేవారని తేలింది. వీరి ప్రభావంతో ఓ మహిళా ఉద్యోగి తన కుటుంబంతో గొడవపడి, ఇంట్లో ఉన్న దేవుడి ఫొటోలను తొలగించినట్లు అధికారులు గుర్తించారు.

# కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్..

**ఆర్సీబీకి మరో గెలుపు**

**లక్నోపై 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ ఘన విజయం**

**నాలుగు వికెట్లతో చెలరేగిన యువ బౌలర్ రసిఖ్ సలామ్ దార్**

**146 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**

**49 పరుగులతో రాణించిన విరాట్ కోహ్లీ**

**15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు**





**బెంగళూరు:** ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తోంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలర్లు సమష్టిగా రాణించి లక్నోను తక్కువ స్కోరుకే కట్టడి చేయగా, బ్యాటర్లు సమర్థంగా లక్ష్యాన్ని ఛేదించారు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ లక్నో బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడి పెంచారు. ఫలితంగా లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో మిచెల్ మార్ష్ (40), ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో యువ పేసర్ రసిఖ్ సలామ్ దార్ 24 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి లక్నో పతనాన్ని శాసించాడు. భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లతో రాణించాడు.

అనంతరం 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ (34 బంతుల్లో 49) గట్టి పునాది వేశాడు. కేవలం ఒక్క పరుగుతో అర్ధశతకం చేజార్చుకున్నప్పటికీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పటిదార్ (13 బంతుల్లో 27), జితేశ్ శర్మ (9 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో ఆర్సీబీ 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 3, అవేష్ ఖాన్ 2 వికెట్లు తీశారు.

## రోహిత్ శర్మ హెల్త్ రిపోర్ట్..

**ఆడే విషయంలో తుది నిర్ణయాన్ని రోహిత్ శర్మకే వదిలేసిన మేనేజ్మెంట్!**

**గత ఆదివారం ఆర్సీబీతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డ రోహిత్**

**కండరాలకు తీవ్ర గాయం లేనట్టుగా రిపోర్ట్**

**నేడు పంజాబ్ కింగ్స్‌తో ఆడటంపై అనుమానం**



**న్యూఢిల్లీ:** ఆదివారం ఐపీఎల్ లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా స్టార్ బ్యాట్స్‌మెన్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ (ఝుఎర్‌తీఅఅస్త్ర) గాయానికి గురై, రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. తాజాగా రోహిత్ మెడికల్ రిపోర్టులు వెలువడ్డాయి.

ఆదివారం రాత్రి నిర్వహించిన ప్రాథమిక స్కాన్ రిపోర్ట్స్‌లో రోహిత్ కండరాలకు ఎలాంటి తీవ్రమైన గాయం లేదా చీలిక ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. ఇది ముంబై అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అయితే, ఈ నివేదిక ఇంకా అసంపూర్తిగా ఉందని, కండరాల పట్టివేత లేదా ఇతర అంతర్గత సమస్యలను గుర్తించడానికి మరికొన్ని పరీక్షలు అవసరమని వైద్య బృందం భావిస్తోంది.

మరోవైపు, నిన్న జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌కు రోహిత్ శర్మ హాజరుకాలేదు. గాయం తీవ్రత పెరగకుండా జాగ్రత్తగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆయన ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రేపు వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ ఆడటంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. రోహిత్ ప్రాముఖ్యత దృష్ట్యా, పంజాబ్ మ్యాచ్‌లో ఆయనను ఆడించి రిస్క్ తీసుకోవడం కంటే, విశ్రాంతినివ్వడమే ఉత్తమమని మేనేజ్మెంట్ భావిస్తోంది.

అయితే, తాజా సమాచారం ప్రకారం, ఈ మ్యాచ్‌లో ఆడాలా? వద్దా? అనే దానిపై తుది నిర్ణయాన్ని మేనేజ్మెంట్ రోహిత్ శర్మకే వదిలేసింది. పూర్తి రిపోర్టులు వచ్చిన తర్వాత రోహిత్ తన శారీరక ఫిట్‌నెస్‌ను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. ఈ ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై 78 పరుగులతో అద్భుత ఫామ్‌లో ఉన్న రోహిత్, కీలకమైన సమయంలో గాయపడటం ముంబై జట్టుకు కొంత ఆందోళన కలిగించే విషయమే.

## అజింక్య రహానేకు 12 లక్షల జరిమానా



**చెన్నై:** కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానేకు ఫైన్ పడింది. అతనికి 12 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ వేశారు. ఈ సీజన్‌లో కోల్‌కతా పర్ఫార్మెన్స్ మరీ దారుణంగా ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 32 రన్స్ తేడాతో కోల్‌కతా ఓటమి పాలైంది. టాటా ఐపీఎల్‌లో భాగంగా జరిగిన 22వ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా రహానేకు ఫైన్ వేసినట్లు ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో చెప్పింది. ఈ సీజన్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద తొలిసారి నేరంగా పరిగణిస్తూ ఆ ఫైన్ వేసినట్లు చెప్పారు. శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో తన తదుపరి మ్యాచ్ కోల్‌కతా ఆడనున్నది.

## లాహోర్ దాడి ఘటన..ఇప్పటికీ తన శరీరంలో దాడి తాలూకు శకలాలు ఉన్నాయన్న సంగక్కర

**లాహోర్ దాడి ఘటనపై 17 ఏళ్ల తర్వాత స్పందించిన సంగక్కర**

**బాంబు పేలితే బాగుండని సహచర ఆటగాడి జోక్.. నిమిషంలోనే దాడి**

**శ్రీలంక అంతర్యుద్ధం ముందు తమ అనుభవం చాలా చిన్నదని వెల్లడి**

**'మేము దాని కోసమే సైన్యంలో చేరాం' అన్న సైనికుడి మాటలు కదిలించాయని వ్యాఖ్య**



**శ్రీలంక:** శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ కుమార సంగక్కర.. 17 ఏళ్ల క్రితం తమ జట్టుపై జరిగిన ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో లాహోర్‌లో పాకిస్థాన్‌తో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఆ భయానక దాడి తన జీవిత దృక్పథాన్నే పూర్తిగా మార్చేసిందని ఆయన భావోద్వేగంగా వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఆనాటి భయానక క్షణాలను పంచుకున్నారు.

2009 మార్చి 3న లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక జట్టు బస్సుపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, సంగక్కర, అజంతా మెండిస్, తిలాన్ సమరవీర సహా పలువురు శ్రీలంక ఆటగాళ్లు గాయపడ్డారు. ఈ దాడి కారణంగా పాకిస్థాన్‌లో చాలా ఏళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ నిలిచిపోయింది.

దాడికి ముందు జరిగిన ఓ సంఘటనను సంగక్కర గుర్తుచేసుకున్నాడు. "మేము మ్యాచ్ మూడో రోజు గ్రౌండ్‌కు బయలుదేరాం. బస్సులో ముందు సీట్లో కూర్చున్న ఓ ఫాస్ట్ బౌలర్, 'ఈ ఫ్లాట్ పిచ్‌లపై బౌలింగ్ చేసి నా నడుం విరిగిపోతోంది. ఓ బాంబు పేలితే హాయిగా ఇంటికి వెళ్లిపోవచ్చు' అని సరదాగా అన్నాడు. ఆ మాట అన్న నిమిషం కూడా గడవకముందే మా బస్సుపై దాడి జరిగింది" అని సంగక్కర తెలిపాడు.

ఆ దాడిలో తాను గాయపడ్డానని, ఇప్పటికీ తన కుడి వైపు శరీరంలో శ్రాప్‌నెల్ (తుపాకీ గుళ్ల శకలాలు) ఉందని సంగక్కర వెల్లడించారు. "నాకు ఎప్పుడూ పీడకలలు రాలేదు. కానీ, ఆ ఘటన శ్రీలంకలో అప్పుడు జరుగుతున్న అంతర్యుద్ధ పరిస్థితులపై నాకు గొప్ప అవగాహనను, కృతజ్ఞతాభావాన్ని ఇచ్చింది. మాకు కేవలం రెండు నిమిషాల పాటు ఆ భయానక అనుభవం ఎదురైతేనే అది ప్రపంచవ్యాప్తంగా పెద్ద వార్త అయింది" అని అన్నాడు.

కొన్ని వారాల తర్వాత కొలంబోలో జరిగిన ఓ సంఘటన తనను మరింతగా కదిలించిందని సంగక్కర వివరించారు. "నేను కారులో వెళ్తుండగా ఓ సైనికుడు ఆపి, 'మీకు అలా జరిగినందుకు చాలా బాధపడ్డాం' అన్నాడు. 'ఇలాంటివి మీకు, మీ సైనికులకు రోజూ జరుగుతాయి కదా' అని నేను బదులిచ్చాను. దానికి ఆ సైనికుడు, 'అవును, కానీ మేము దానికోసమే సైన్యంలో చేరాం' అని చెప్పాడు. ఆ మాటలతో నేను నిశ్చేష్టుడనయ్యాను. డబ్బు తీసుకుని మేం ఆడేది ఒక ఆట. రెండు నిమిషాల అనుభవానికే మమ్మల్ని హీరోలుగా చూశారు. కానీ, 26 ఏళ్లుగా ఆ నరకాన్ని అనుభవించిన ప్రజలు, సైనికుల గురించి ఆలోచించాను. ఆ క్షణం నాలో అపారమైన మార్పు తీసుకొచ్చింది" అని సంగక్కర తెలిపాడు.

## కృష్ణావతారం మూవీ
# ట్రైలర్ విడుదల



**టాకీస్:** మధురలోని అత్యంత పవిత్రమైన శ్రీ కృష్ణ జన్మభూమి వేదికగా 'కృష్ణావతారం' చిత్ర ట్రైలర్ గ్రాండ్‌గా విడుదలైంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు హార్దిక్ గజ్జర్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి పాత్రలో సిద్దార్థ్ గుప్తా నటిస్తుండగా, రాధగా సుష్మిత భట్, సత్యభామగా సంస్కృతి జయాన, రుక్మిణిగా నివాషిని కృష్ణన్ కనిపించబోతున్నారు. క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు అథశ్రీకథ మోషన్ పిక్చర్స్ పతాకాలపై సజన్ రాజ్ కురుప్, శోభా సంత్, పూనమ్ ష్రాఫ్, పార్థ్ గజ్జర్ ఈ భారీ పౌరాణిక చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ కపాడియా, రామ్ మోరి, హార్దిక్ గజ్జర్ స్క్రీన్‌ప్లే అందించగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అయనక బోస్ అద్భుతమైన విజువల్స్ అందించారు. మొత్తం మూడు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా మొదటి అధ్యాయం మే 7, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## సర్ మరో అవకాశం
# ఇవ్వండి
### బుచ్చిబాబు పోస్ట్.. వైరల్



**టాకీస్:** ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.




# క్రమశిక్షణే అసలైన బలం
### సాన్యా మల్హోత్రా

టాకీస్: గ్లామర్ ప్రపంచంలో షూటింగ్‌లు, ప్రయాణాలతో సమయం దొరకడమే కష్టంగా ఉంటుంది. అటువంటి బిజీ షెడ్యూల్‌లో కూడా సాన్యా మల్హోత్రా తన వర్కవుట్‌ను ఎలా మేనేజ్ చేస్తోంది? ఆమె ఫిట్‌నెస్ రహస్యం ఏంటి? అనే విషయాలను ఆమె ట్రైనర్ త్రిదేవ్ పాండే తాజాగా వెల్లడించారు. సాన్యా ఫిట్‌నెస్ మైండ్‌సెట్ ప్రతి ఒక్కరికీ ఒక పాఠం అని ఆయన ప్రశంసించారు. సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సాన్యా, తన వర్కవుట్ వీడియోలను తరచుగా షేర్ చేస్తూ ఫాలోవర్లలో ఉత్సాహాన్ని నింపుతుంటుంది.చాలామందికి వర్కవుట్ అంటే కేవలం జిమ్‌కి వెళ్లడం మాత్రమే. కానీ సాన్యా విషయంలో అది ఒక జీవనశైలి. షూటింగ్ ఎంత ఆలస్యమైనా, షెడ్యూల్ ఎంత కఠినంగా ఉన్నా ఆమె తన వ్యాయామాన్ని వదులుకోదు. "సాన్యా లాంటి మైండ్‌సెట్ గనుక మీకు వస్తే, మీరు ఫిట్‌గా ఉండటాన్ని ఎవరూ ఆపలేరు" అని త్రిదేవ్ పాండే ఒక ఇన్‌స్టాగ్రామ్ రీల్‌లో పేర్కొన్నారు. ఫిట్‌నెస్ అనేది కేవలం శరీరానికి సంబంధించింది మాత్రమే కాదు, అది మెదడు యొక్క సంకల్ప బలం మీద ఆధారపడి ఉంటుందని సాన్యా నిరూపిస్తోంది. సాధారణంగా ప్రజలు ఏదైనా పని ఉంటే వర్కవుట్‌ను వాయిదా వేస్తుంటారు. కానీ సాన్యా మాత్రం వర్కవుట్‌ను తన దైనందిన జీవితంలో బ్రష్ చేసుకోవడం, స్నానం చేయడం లాంటి ఒక ముఖ్యమైన పనిగా మార్చుకుంది. ఈ నిలకడ వల్లే ఆమె సంవత్సరాల తరబడి తన అందాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతోంది. ఆమె వర్కవుట్లలో యోగా, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మరియు డ్యాన్స్ వంటివి కలగలిసి ఉంటాయి, దీనివల్ల బోర్ కొట్టకుండా వ్యాయామాన్ని ఆస్వాదించవచ్చు. బిజీగా ఉన్నామని సాకులు వెతకడం మానేసి, మనకు ఉన్న సమయంలోనే కనీసం కొద్దిసేపైనా శరీరాన్ని కదిలించడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. సాన్యా మల్హోత్రా ఫిట్‌నెస్ జర్నీ చూస్తే, ఆరోగ్యం పట్ల ఆమెకు ఉన్న అంకితభావం స్పష్టంగా కనిపిస్తుంది.

## ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్
# బాహుబలి
### భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

**టాకీస్:** రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన



యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు
### నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

టాకీస్: భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ




మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి.

# వారణాసి కోసం దేవర సెట్స్ ?

టాకీస్: సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు



వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341